మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph:9440032006

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 13.05.2026 | సంపుటి : 01 | సంచిక : 127 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 13.05.2026 | Volume : 01 | Issue :127 | Pages : 12 | Cost : 2/- |

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే12 :**జూన్ 2న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలు కేబినెట్ ఖరారు చేస్తామని

మిగతా2లో...

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

● సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు ● ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే ● అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ ● లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి ● కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్,మే12 :**ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని

మిగతా2లో...

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

● బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు
● తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
● చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్



**హైదరాబాద్,మే12 :** స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమాన వీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్ గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుం దన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యం లో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని,

మిగతా2లో...

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

● ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
● ఎన్‌డి ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక







**గౌహతి,మే12 :**అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో,

మిగతా2లో...

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

### పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం

### సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి





**న్యూఢిల్లీ,మే12 :** జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన

మిగతా2లో...

## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

- డిప్యూటి స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



**చెన్నై,మే12 :** తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు. తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది.

మిగతా2లో...

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- మరింత బలపడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ



**విశాఖపట్టణం,మే12 :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 48 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. కోస్తా జిల్లాల్లో వచ్చే ఐదు రోజుల పాటు వానలు పడే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. రాయలసీమ నుంచి తమిళనాడు, కర్ణాటక వరకు ద్రోణి విస్తరించి ఉందని అధికారులు చెప్పారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈరోజు ఉదయం 8:30 గంటల సమయానికి అదే ప్రాంతంలో కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. ఇది సముద్ర మట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకూ

మిగతా2లో...

## సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్

వివరాలు 2లో



## కృష్ణా జలాల వినియోగంపై చర్చ

- ఎపికి 10 , తెలంగాణకు 16 టిఎంసిల కేటాయింపు

**హైదరాబాద్,మే12 :** ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించు కోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో

మిగతా2లో...

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

- పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి



**గజ్వేల్,మే12 :** బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ

మిగతా2లో...

## అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

(మొదటి పేజీ తరువాయి)

అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

(మొదటి పేజీ తరువాయి)

నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

(మొదటి పేజీ తరువాయి)

శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి

## సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్

**స్వయంగా పరిశీలించిన మంత్రి దామోదర**

**జూన్‌లో ప్రారంభిస్తామని వెల్లడి**



**హైదరాబాద్,మే12 :** సనత్‌నగర్ టిమ్స్‌లో జరుగుతున్న వైద్య సేవల ట్రయల్ రన్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. హాస్పిటల్ బ్లాకులన్నీ మంత్రి కలియ తిరిగారు. ఓపీ రిజిస్ట్రేషన్, ఐపీ వార్డులు, ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ల్యాబులు, మెకనైజ్డ్ ల్యాండ్రీ, కిచెన్ తదితర అన్ని డిపార్ట్‌మెంట్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్‌కు నీళ్లు, పవర్ సప్లైలో ఎలాంటి ఆటంకం ఉండకూడదని, 24 గంటల సరఫరా ఉండాలని మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో రాజీ ఉండకూడదని, అన్ని ఫ్లోర్లలో మరోసారి పూర్తిస్థాయి పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ ఏరియా, హెల్ప్ డెస్క్, ఓపీ కౌంటర్లు, వెయిటింగ్ హాల్, ఓపీ కన్సల్టేషన్ రూమ్స్, డయాగ్నస్టిక్స్, ఇన్ పేషెంట్ వార్డులు, ఫార్మసీ తదితర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. రిజిస్ట్రేషన్ కౌంటర్స్, ఫార్మసీ కౌంటర్స్ పెంచాలని మంత్రి సూచించారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్ రే, ఆల్ట్రాసౌండ్ తదితర యంత్రాలను పరిశీలించిన మంత్రి.. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ యంత్రాలు పూర్తిస్థాయిలో పేషెంట్లకు ఉపయోగపడాలని, ఇందుకు అవసరమైన డాక్టర్లు, ఇతర సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలతో హాస్పిటల్‌ను సిద్ధం చేయాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. జూన్‌లో సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని అన్నారు. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా వైద్య సేవల ట్రయల్ రన్ జరుగుతోంది.కొన్ని ఫినిషింగ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఆ పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఇది వెయ్యి బెడ్ల హాస్పిటల్, ఇందులో 300 ఎమర్జెన్సీ బెడ్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలు నిలిపే గొప్ప హాస్పిటల్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నాం. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు, ఆర్గాన్ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ సర్జరీలకు ఈ హాస్పిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఉంటుందని వివరించారు. ఇక్కడే అద్భుతమైన రీసెర్చ్ సెంటర్ అందుబాటులోకి తీసుకొస్తాం అని దామోదర అన్నారు.

## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైందని ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా ఉంటుందని చెప్పింది. ఈ వారం చివరి నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల ప్రవేశానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని ఐఎండీ తెలిపింది. ఓ ప్రకటన జారీ చేసింది.

## కృష్ణా జలాల వినియోగంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎలోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

## భగీరథకు సిట్ నోటీసులు

● నేడు విచారణకు రావాలని ఆదేశం



**హైదరాబాద్,మే12 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజ రు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. సిట్ అధికారులు బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌ను విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు సమాచారం. బాధితురాలి స్టేట్‌మెంట్ నమోదు చేసిన అనంతరం పోలీసులు ఈ కేసులోని సెక్షన్లను మార్చారు. గతంలో నమోదు చేసిన పోక్సో యాక్ట్ సెక్షన్లను సవరించారు.

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నెల 21న జరిగే కేబినెట్ సమావేశంలో విధివిధానాలు ఖరారు అయ్యాయని, ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, క్యూర్ పరిధిలో 5 నుంచి 8 కి.మీ. పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు కేటాస్తామని, ఈ నెల చివరిలోగా హైదరాబాద్ లో ఇళ్ల స్థలాలు కలిగిన వారికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. నియోజక వర్గం యూనిట్ గా స్థలాలు గుర్తించామని, అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా సహించేది లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో ఘోర బస్సు రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి



**బీదర్, మే12 :** తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బీదర్-జహీరాబాద్ రోడ్డుపై అదుపుతప్పిన కర్ణాటక ఆర్టీసీ బస్సు.. బైక్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు ప్రయాణికులు.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిలో ఇద్దరు సంగారెడ్డి జిల్లా నాల్కల్ కు చెందిన వారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్టీసీ బస్సు.. బీదర్ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పాలీసెట్-2026 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

● మే 13న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

**మన ప్రజావాణి మే 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటు వ్యవసాయ, వెటర్నరీ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పాలీసెట్-2026 పరీక్షకు సంగారెడ్డి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. జానకి దేవి తెలిపారు. ఈ నెల 13వ తేదీ బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణం మరియు జోగిపేట్‌లో ఏర్పాటు చేసిన మొత్తం 6 పరీక్ష కేంద్రాలలో 2,068 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళా), సంగారెడ్డి సెయింట్ ఆంథోనీ హై స్కూల్, విద్యానగర్, సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల (గర్ల్స్), సంగారెడ్డి ఎస్.వి. జూనియర్ కాలేజ్, రాజంపేట రోడ్, సంగారెడ్డి ప్రభుత్వ హై స్కూల్ ఫర్ బాయ్స్, ఉప్పర్ బజార్, ఓల్డ్ బస్టాండ్, సంగారెడ్డి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, శివంపేట్ (జోగిపేట్)విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 9:30 ల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఉదయం 10:00 గంటల నుండి మాత్రమే పరీక్ష కేంద్రాలలోకి అనుమతి ఉంటుందని తెలిపారు. ఉదయం 11:00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు అని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇటీవల డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకు రావాలని సూచించారు. అలాగే హెచ్‌బీ పెన్సిల్, బాల్ పాయింట్ పెన్, ఎరేజర్, షార్పనర్ వెంట తీసుకురావాలని ఆమె తెలిపారు.




# పెద్దపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడిగా బొంకూరి శంకర్ నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 12:** పెద్దపల్లి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవో) ఎన్నికలు మంగళవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఇడొక్ ) ప్రాంగణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కల్యాణ మండపంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలకు డి. శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా, రవి కుమార్ సహాయక ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియ అనంతరం అన్ని పదవులకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో బొంకూరి శంకర్ జిల్లా అధ్యక్షుడిగా వరుసగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2017 నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.

నూతన కార్యవర్గం వివరాలు:
ప్రధాన కార్యదర్శి: ఆయిరెడ్డి సందీప్ రెడ్డి
అసోసియేట్ అధ్యక్షురాలు: గోపు అనిత
కోశాధికారి: ఎడ్ల కొమురయ్య
ఉపాధ్యక్షులు: ఏ. శ్రీనివాస్, ఎస్. మహేందర్ రెడ్డి, వి. శ్రీనివాస్, కె. స్వప్న కుమారి
సంయుక్త కార్యదర్శులు: ఈ. ప్రవీణ్, ఎం. శ్రీధర్, బి. రమేష్, పి. సౌమ్య
పబ్లిసిటీ కార్యదర్శి: డి. నిశాంత్ రావు



ఆర్గనైజింగ్ కార్యదర్శి: పి. అంజయ్య
ఈసీ సభ్యులు: శిల్ప, స్వప్న, శివధర్మ తేజ, ముస్తఫా

ఈ కార్యక్రమానికి జిల్లా చెల్లింపులు మరియు గణాంక అధికారి ప్రభాకర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజశేఖర్ హాజరై నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొంకూరి శంకర్ మాట్లాడుతూ, నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని, జిల్లా ఉద్యోగులకు ఎప్పటికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, యువ నాయకత్వానికి అవకాశం కల్పించడం ద్వారా సంఘం



మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. శంకర్ నాయకత్వంలో జిల్లాలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికలకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అర్బన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి,కార్యదర్శి ప్రేమ్ సాగర్,కోశాధికారి రామచంద్రం, రామగుండం అధ్యక్షులు జగన్, సుల్తానాబాద్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి, మంథని అధ్యక్షులు శంకర్, కార్యదర్శి పవన్, కోశాధికారి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ రెడ్డిని సస్పెండ్ చేసిన మండల కాంగ్రెస్

● మతిభ్రమించిన శ్రీధర్ రెడ్డిని ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్చాలి.
● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల మల్లారెడ

**కొండాపూర్ మే 12(ప్రజావాణి):** మండల రాజకీయాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిశ్రమ యాజమాన్యాలను బెదిరిస్తూ, కాంగ్రెస్ పార్టీ పేరును ఉపయోగిస్తున్న శ్రీధర్ రెడ్డికి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. అతడిని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మంగళవారం మల్కాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పాత్రికేయు ల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కలిసి శ్రీధర్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. శ్రీధర్ రెడ్డి భార్య సర్పంచ్‌గా ఉన్న కాలంలో తొగర్‌పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా నాశనం చేశారని ఆరోపించారు. గ్రామ అభివృద్ధి పేరుతో వెంచర్ల యాజమాన్యాల వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తి శ్రీధర్ రెడ్డేనని విమర్శించారు. గ్రామ ప్రజలను తప్పుదారి పట్టిస్తూ, పరిశ్రమల యాజమాన్యాలను బెదిరించడం ఆయనకు అలవాటైందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో జైలుకు వెళ్లే పరిస్థితి వచ్చినప్పుడు నరసింహారెడ్డి, ప్రభులు కాపాడలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం శ్రీధర్ రెడ్డి ప్రవర్తన చూస్తుంటే మతిభ్రమించినట్లుగా ఉందని, అతడిని ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌లో చేర్పించాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను ప్రజలు నమ్మవద్దని కోరారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలే తమ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి,శ్రీనివాస్, కిషన్ నాయక్, కాంగ్రెస్ సేవల జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ , నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు...

■ తుది తీర్పు వరకు యథాతథ స్థితి కొనసాగించాలని కోర్టు ఆదేశం....
■ పైసాపైసా కూడబెట్టి కొన్న స్థలాన్ని కాపాడండి
■ విలేకరుల సమావేశంలో బాధితుడు శ్రీనివాస్ రెడ్డి వేడుకోలు

**మేడిపల్లి మే 12( మన ప్రజావాణి)** మేడిపల్లి మండలం పర్వతాపూర్ గ్రామ పరిధిలో కొనసాగుతున్న భూమి వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఈశ్వర్ రెడ్డి పేరు తెరపైకి రావడంతో స్థానికంగా మరింత చర్చకు దారితీసింది. ప్రైవేటు ఉద్యోగం చేస్తూ పైసాపైసా కూడబెట్టి కొనుగోలు చేసిన తన ప్లాటును కబ్జాదారుల నుంచి కాపాడాలని బాధితుడు ఎల్.శ్రీనివాస్ రెడ్డి అధికారులను వేడుకుంటున్నారు. కోర్టు యథాస్థితి పాటించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ,వాటిని బేఖాతరు చేస్తూ శరవేగంగా ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్, బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్‌లకు కోర్టు ఉత్తర్వుల ప్రతులను అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ సంబంధిత స్థలంలో నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఉప్పల్‌కు చెందిన ప్రైవేటు సంస్థ ఉద్యోగి ఎల్.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పర్వతాపూర్ సాలార్జంగ్ కంచ సత్యనారాయణపురంలో ఉన్న తన ప్లాటును ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. తాను 2004లో సత్యనారాయణపురం శ్రీరమణ కోఆపరేటివ్ సొసైటీలో ప్లాటు కొనుగోలు చేశానని,2008లో అప్పటి గ్రామపంచాయతీ అనుమతులతో ప్రహరీ గోడతో పాటు ఒక గదిని నిర్మించానని తెలిపారు. అప్పటి నుంచి ఇంటి పన్నులు కూడా క్రమం తప్పకుండా చెల్లిస్తున్నానన్నారు. కొంతకాలానికి తన స్థలం వద్దకు వచ్చి పరిశీలించగా తన ప్రహరీ గోడను కూల్చి బోర్‌వెల్ వేసి ఇతరులు ఆక్రమణకు పాల్పడినట్లు గుర్తించినట్లు చెప్పారు. ఈ విషయమై ఆరా తీయగా ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి



కబ్జాకు పాల్పడినట్లు తెలిసిందన్నారు. తాను ప్రశ్నించగా 2016లో కొనుగోలు చేసిన డాక్యుమెంట్లు ఉన్నాయని ఈశ్వర్ రెడ్డి చెప్పాడని, అయితే అదే విషయమై సొసైటీ అధ్యక్షుడు మల్లారెడ్డిని సంప్రదించగా ఆ రిజిస్ట్రేషన్లు సొసైటీ మనుగడలో లేని సమయంలో జరిగినవని, అవి చెల్లవని స్పష్టం చేశారని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తనకు పూర్తి హక్కులు ఉన్న భూమిపై అక్రమంగా అధికార పార్టీని అడ్డుపెట్టుకొని దౌర్జన్యానికి పాల్పడుతూ ఇంటి నిర్మాణంపై అడ్డదారిలో పర్మిషన్ తెచ్చుకొని నిర్మాణాం చేస్తూ బెదిరింపులకు దిగుతున్నారని,ఏం చేస్తావో చేసుకో అంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తనకు ప్రాణహాని ఉందన్ని,తన ప్లాటును తిరిగి తన అధీనంలోకి వచ్చేలా



న్యాయస్థానాన్ని 2024లో ఆశ్రయించగా ఓ.ఎస్. నెం. 40/2024కు సంబంధించిన ఐ.ఏ. నెం.189/2024 పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు ఈ ఏడాది ఏప్రిల్ 29న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం ప్రతివాదిగా ఉన్న బి.ఈశ్వర్ రెడ్డి,ఇతరులు సంబంధిత భూములపై ఎలాంటి నిర్మాణాలు, విక్రయాలు,బదిలీలు, మూడో వ్యక్తులకు హక్కులు కల్పించరాదని,ఎంకంబరెన్సులు సృష్టించే చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది. దీనిపై నారాపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నిషేధిత జాబితాలో చేర్చారు. అయినప్పటికీ కోర్టు ఉత్తర్వులను పట్టించుకో కుండా పనులు కొనసాగుతున్నాయని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఈశ్వర్ రెడ్డి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ మున్సిపల్ అధికారులు వెంటనే పనులు అపివేసి నాకు న్యాయం చేయాలని కోరారు.

# జోగిపేట బస్టాండ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘ సభ్యులు



**మన ప్రజావాణి మే 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ఈరోజు తెలంగాణ ముదిరాజ్ సామాజీక చైతన్య సొసైటీ ద్వారా జోగిపేట బస్టాండ్ లో చల్లటి చలివేంద్రాన్ని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహం తీర్చే చలివేంద్రాన్ని ఏర్పాటు చేయించడం చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నాను. అని అన్నారు. బస్టాండ్ లో ప్రయాణికులు ఆర్టీసీ డ్రైవర్ లు కండక్టర్ లు ఇబ్బంది పడకుండా త్రాగే నీరు అందుబాటులో ఉంటే బాగుంటుందని ఆలోచించి ఎవ్వరు కూడా వేసవికాలములో దప్పికకు ఇబ్బంది పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) బాయికాడి భూమయ్య, దాకూరి రఘునాథ్, మానయ్య,అబ్బాస్ అలీ,నజీర్,చోటు ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని

● కెవిపిఎస్, టిపిఎఫ్ నిరసన



**ప్రజావాణి న్యూస్ జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 12:** 17 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ (కేవీపీస్ ) మరియు తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఫ్ ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనలో పాల్గొన్న వారు కళ్లకు నల్ల గంతలు కట్టుకొని తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ, మైనర్ బాలికపై జరిగిన ఘటనపై వెంటనే ఫోక్సో (పోక్సో ) చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పటికీ, ఫిర్యాదు స్వీకరణలో ఆలస్యం జరిగిందని ఆరోపించారు. చట్టం ముందు అందరూ సమానులే అన్న రాజ్యాంగ సూత్రాన్ని పాటించాలని పోలీసులను కోరారు. నిరసనకారులు మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర హోం మంత్రి బండి సంజయ్‌పై కూడా కొన్ని ఆరోపణలు చేస్తూ, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని సామాజిక, విద్యార్థి, మహిళా సంఘాలతో కలిసి ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి గుమ్మడి కొమరయ్య, కెవిపిఎస్ నాయకులు అరికిళ్ల రామలక్ష్మి, కుమ్మరి నవీన్, విజయ, చిలకమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి మే 12** గరిడేపల్లి మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ కీత వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గందే ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లువార్డు సభ్యులు మీసాల రాధిక,బాలూరి విజయకుమారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శీలం శ్రీనివాస్, బాల్దురి వెంకటేశ్వర్లు, ఊటుకూరి రాజు, ఆశా వర్కర్ మీసాల అరుణ, సీనియర్ మేట్ గందే స్వాతి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల అధ్యక్షుడు బుచ్చి రామయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**మన ప్రజావాణి మధిర ఆర్ సి మే 12:** రాష్ట్ర వ్యాప్తంగా నూతన మండల అధ్యక్షులను ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గుడిపూడి బుచ్చి రామయ్య ను నూతన మండల అధ్యక్షుడుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుచ్చి రామయ్య అవకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు బుచ్చి రామయ్య మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ధన్యవాదములు తెలియజేశారు. నూతన అధ్యక్షులు అయిన సందర్భంగా వారి స్వాగ్రామం వెంకటాపురం లో మండల కేంద్రం ముదిగొండ గ్రామ శాఖ నాయకత్వం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, అభినందించారు. ఈ కార్యక్రమం లో ముదిగొండ గ్రామ శాఖ పాల్గొన్నారు..



# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్







**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రం లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో శాయంపేట మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు 11,26,000/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద్బాంధవంగా నిలుస్తోందన్నారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి సహాయం అందించడం జరుగుతోందని తెలిపారు. పార్టీలకతీతం గా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేవలం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి గృహగణన కీలకం

- లక్ష్మీపూర్‌లో ఘనంగా ప్రారంభమైన జనగణన కార్యక్రమం



**బెజ్జంకి,మే 12(ప్రజావాణి ):** సిద్దిపేట జిల్లా పిచ్చెక్కి మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం గృహగణన- జనగణన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత, రత్నాకర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహ వివరాలు, జనాభా వివరాల సేకరణ ప్రక్రియను ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ ముక్కిస కవిత మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో గృహగణన, జనగణన కీలకమని,మే 12 నుండి జూన్ 9 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ ఎన్యుమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ఎం.డి షాబుద్దీన్, జి. సునీత, ఎం.డి రంజాన్ అలీ పాల్గొన్నారు. అలాగే చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్లకొండ బలరాం, జక్కుల తిరుపతి, ముక్కెర భూమయ్య, కట్ట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని హనుమజ్జయంతి



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే12 (ప్రజావాణి):** హనుమజ్జయంతిని పురస్కరించుకుని ఈ రోజు (12.05.2025) శ్రీ భక్తాంజనేయ స్వామివారికి విశేషపూజలు నిర్వహించబడ్డాయి.శ్రీశైలంలోని పాతాళగంగమార్గంలో శ్రీ భక్తాంజనేయస్వామివారి ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.లోక కల్యాణం కోసం జరిపిన ఈ విశేషపూజలలో భాగంగా ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలలో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి, వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని అర్చకులు సంకల్పాన్ని చెప్పారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం భక్తాంజనేయస్వామి వారికి ఆయా సూక్తాలతో పంచామృతాభిషేకం,జలాభిషేకం జరిపించబడ్డాయి తరువాత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తరపూజ, నాగవల్లిదళపూజ (ఆకుపూజ), వడమాల సమర్పణ, పుష్పార్చన జరిపించబడ్డాయి.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థానం అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచార్యుల గూడెంలో ఘనంగా ఆంజనేయ స్వామి జయంతి



**చిలుకూరు, మే 12 (ప్రజావాణి):** మండల పరిధిలోని ఆచార్యుల గూడెం గ్రామంలో కాలవ కట్ట దగ్గర ఉన్న ఆంజనేయస్వామి ఆలయం దగ్గర ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఆలయం దగ్గర భజన సంకీర్తనతో శ్రీరామ ఆంజనేయ నామస్మరణతో భక్తి గీతాలు ఆలపించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

- సాయి బాలాజీ సూపర్ మార్కెట్ దేవతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించారు గర్రెపల్లి లక్ష్మీనారాయణ జ్యోతి దంపతులు





**జమ్మికుంట మే 12 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున హనుమాన్ జయంతి ఉత్సవాలను ఆలయ ప్రధాన అర్చకులు వేముగంటి భార్గవ శర్మ అర్చకులు చందర్రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఉదయం శ్రీ గణపతి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి శ్రీ భక్తాంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి, విశిష్ట అలంకరణ చేసి భక్తులకు శ్రీ భక్తాంజనేయ స్వామి దివ్య దర్శనం కల్పించారు హనుమాన్ జయంతి సందర్భంగా సాయి బాలాజీ సూపర్ మార్కెట్ వారు దేవతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించారు గర్రెపల్లి లక్ష్మీనారాయణ జ్యోతి దంపతులు పులిహోర ప్రసాదాన్ని జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అరటిపండ్లు పులిహోర పంపిణీ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు

# సంజీవహనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి







**జమ్మికుంట మే 12 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని గణేష్ నగర్ సంజీవ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ శ్రీరామ భక్త ఆంజనేయ స్వామి వారి ఆశీర్వాదంతో జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శ్రీ హనుమాన్ భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి బూరుగుపల్లి రాముచరణ్ రావికంటి రాజ్ కుమార్ పిట్టల రమేష్.జక్కేరవీందర్అఖిలేష్.హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కాపు తెంబూరుకు మారనున్న కాశీబుగ్గ లోని ఆర్టీవో ఆఫీసు ?

- కాశీబుగ్గలో ఉన్న బ్రేక్ ఇన్స్ పెక్టర్ ఆఫీసు శ్రీకాకులానికి మార్చారు ?
- వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..
- ఇచ్ఛాపురం నుంచి సిక్కులుకు వెళ్లి రావాలంటే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.
- కాపు తెంబూరుకు మారనున్న కాశీబుగ్గ లోని బ్రేక్ ఇన్స్ పెక్టర్ ఆఫీసు.




**పలాస ప్రజావాణి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కాశీబుగ్గలోని బ్రేక్ ఇన్స్ పెక్టర్ ఆఫీసు శ్రీకాకులా నికి మార్చారు.దీంతో ఇచ్ఛాపురం , సోంపేట, మందస, అలాగే పలాస డివిజన్ నుంచి వాహన దారులకు అవసరమైన అనుమతి పాత్రలు అలాగే నాలుగు చక్రాలు వాహనాలు నుంచి ట్రాక్టర్లు అలాగే లారీలు కు అవసరం అయన పత్రాలు అక్కడకు వెళితే ఇచ్చేందుకు అవకాశము ఇచ్చారు. దీనిని వల్ల వాహన దారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. దీంతో ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని కాశీబుగ్గ లోని బ్రేక్ ఇన్స్ పెక్టర్ ఆఫీసు ను నందిగాము మండలము కాపు తెంబూరుకు వద్దకు మారను న్నారు. ఇందు కోసం కాశీబుగ్గ కు చెందిన బ్రేక్ ఇన్స్ పెక్టర్ స్థలాన్నీ పరిశీలించి నట్టు తెలిసింది . ఇదే అమలు జరిగితే వాహన దారులకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు..

# ప్రాణాల మీదకు విద్యుత్ తీగలు.. అధికారుల స్పందన ఎప్పుడు?

- వర్షం పడితే గోడలకు ఆర్థింగ్
- ఇంట్లో చిన్న పిల్లలతో భయాందోళనలో కుటుంబం

**షాబాద్ //మే 11( ప్రజావాణి ):** షాబాద్ మండలంలోని జై భీమ్ కాలనీలో ఓ కుటుంబం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణభయంతో రోజులు గడుపుతోంది. ఇంటి పైనుంచి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కుటుంబ సభ్యులు భయంతో వణికిపోతున్నారు. ఇంట్లో చిన్న పిల్లలు ఉండటంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది.వర్షాలు పడినప్పుడల్లా ఇంటి గోడలు తడిసి ఆర్థింగ్ వస్తోందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడలను తాకాలన్నా, స్విచ్ ఆన్ చేయాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది. ఎప్పుడు విద్యుత్ షాక్ తగులుతుందోనని రాత్రింబవళ్లు భయంతోనే జీవిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పెద్ద ప్రమాదం జరిగాక స్పందిస్తారా..?



చిన్న పిల్లల ప్రాణాలకు ఏమైనా జరిగితే బాధ్యత ఎవరిది..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించి కుటుంబానికి రక్షణ కల్పించాలని స్థానికులు, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఎప్పుడైనా విషాదం చోటుచేసుకునే అవకాశం ఉందని





ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జారే

- సత్తుపల్లి -అంకంపాలెం నూతన బస్సు సర్వీస్ ప్రారంభం
- ప్రజా రవాణాకు పెద్ద పీట.
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు

**దమ్మపేట /బాలరాజుగూడెం, ప్రజావాణి న్యూస్ ,మే 12:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రజల దీర్ఘకాలిక అభ్యర్థన మేరకు దమ్మపేట మండలం బాలరాజుగూడెం వద్ద సత్తుపల్లి డిపో నుంచి నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ నూతన బస్సు సర్వీస్ సత్తుపల్లి నుంచి ప్రారంభమై బాలరాజుగూడెం, దిబ్బగూడెం, జగ్గారం, బూరుగుంపు, తాటిమల్లప్పగుంపు, చిన్నవారిగూడెం, కొడిసేలాగూడెం, అంకంపాలెం వరకు ప్రయాణించి తిరుగు ప్రయాణంలో కూడా ఆయా గ్రామాల మీదుగా సత్తుపల్లికి చేరుకుంటుందని వివరించారు. ఈ బస్సు సౌకర్యం ద్వారా




ఇప్పటివరకు రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల ప్రజలకు పెద్ద ఊరట లభించనుందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, ఉద్యోగులు కార్యాలయాలకు చేరుకునేందుకు, రైతులు వ్యవసాయ అవసరాల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ బస్సు సేవలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మహిళలు, వృద్ధులు, రోజువారీ కూలీలు సైతం తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణం చేయగలరని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు కొత్త బస్సు సర్వీస్ కోసం ఎదురుచూస్తుండగా, ఇప్పుడు ఆ కోరిక నెరవేరడంతో గ్రామాల్లో ఆనంద వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే జారే కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. బస్సు ప్రారంభ కార్యక్రమానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తో పాటు ఆర్టీసీ,ఖమ్మం డిప్యూటీ రీజినల్ మేనేజర్ వి. మల్లయ్య, సత్తుపల్లి డిపో మేనేజర్ లక్ష్మి నారాయణ,బాలరాజుగూడెం సర్పంచ్ కుర్సం లక్ష్మి, ఉప సర్పంచ్ కిసరి ప్రమీల, మాజీ సర్పంచ్ కుర్సం శ్రీనివాసు, సెక్రటరీ వెంకటేశ్వరావు, వార్డ్ సభ్యులు సోయం శేషగిరి, రవి, రమేష్, జ్యోతి, రజిత, నరసింహారావు, నాగబాబు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ఆర్టీసీ సిబ్బంది సిబ్బంది గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 12:** ధాన్యం మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు. మంగళవారం రోజు మొక్క జొన్న,ధాన్యం కొనుగోళ్లపై సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , వాకిటి శ్రీహరి , ధనసరి అనసూయ (సీతక్క) , అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి , సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని , అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదు పాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు , రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు , ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొను గోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని , అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించుకునేలా కార్యా చరణ రూపొందించాలని , ఎక్కడా కూడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని , అవసరమైన పోలీసుల సహకారం తీసు కోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని , ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లోనే





నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని , రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండ కూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు , ట్రాక్టర్లు , డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగిం చాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థ వంతమైన అధికారిని నియమించాలని , ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు మిషన్ మోడ్‌లో పని చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావొద్దని , రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ , జిల్లా సివిల్ సప్లై అధికారి రోజా రాణి , జిల్లా కో-ఆపరేటివ్ అధికారి మురళి , ట్రాన్స్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో నర్సుల పాత్ర చాలా కీలకమైనది

**● వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్**

**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 12 మంగళవారం** "వైద్య ఆరోగ్యశాఖలో నర్సులు పాత్ర చాలా కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఫ్లోరిన్స్ నైటింగేల్ జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ నర్సస్ డే ను ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో నర్సెస్ పాత్ర చాలా కీలకమైనది మరియు సేవతో కూడుకున్నది కనుక వారి సేవలను గుర్తించి చెరువు మాదారం ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం నందు అంతర్జాతీయ నర్సస్ డే ను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది కనుక సిస్టర్స్ అందరు మా సేవలను



గుర్తించి ఇంత బాగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎండి సన మాధవి సూపర్వైజర్లు చంద్రశేఖర్ వీరన్న అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు సుండి పెంట హనుమాన్ జయంతి సందర్భంగా పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు





**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 12 (ప్రజావాణిశ్రీ)** శ్రీశైలం ప్రాజెక్టు సుండిపెంటలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి పూజలు అన్నదాన కార్యక్రమాలు సేవలు అందించిన అఖిలభారత హిందూ సమాఖ్య ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ గంటా శ్రీనివాస రావు పంచముఖి ఆంజనేయ స్వామి నీ దర్శించుకున్నారు

# సోలార్ విలేజ్ గా రఘునాథపాలెంను అభివృద్ధి చేయాలి

**● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. రఘునాథపాలెం గ్రామంలో అమలవుతున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్‌టాప్‌ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 1081 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో "సోలార్ విలేజ్"గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, ఇతర సాముహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ



ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న సెన్సస్--2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు.





ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మట్టితో పొలాలకు మేలు జల్లి సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట మే 12 (ప్రజావాణి):** మండల పరిధిలోని జల్లి గ్రామ ఊర చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం సర్పంచ్ యాట సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. చెరువుల్లో పూడికతీత ద్వారా వచ్చే మట్టి ఎంతో సారవంతమైనదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. చెరువు మట్టిని తమ పొలాల్లో (చెలుకల్లో) వేసుకోవడం వల్ల భూసారం పెరిగి, పంట దిగుబడి ఆశించిన స్థాయిలో వస్తుందని ఆయన సూచించారు. వేసవి కాలంలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని, కూలీలు సరైన జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో?ఉపసర్పంచ్ మెరుగు బాబు,?వార్డు మెంబర్ సువ్వాలి,?ఏపీఓ అరుణ,?ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి సురేష్,?ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అఘాయిత్యం హేయమైన చర్య

**● నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలి**
**● బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష డిమాండ్**

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 12** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ 17 ఏళ్ల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బాధిత బాలికను గత కొన్ని నెలలుగా వేధింపులకు గురిచేసినా, నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో కేసు నమోదు చేయడంలో పోలీసులు ఆలస్యం చేశారని ఆమె ఆరోపించారు. కేసు నమోదు చేయడానికి మూడు రోజులు పట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పోక్సో చట్టం



కింద కేసు నమోదైనప్పటికీ నిందితుడిని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం చట్టం అమలుపై అనుమానాలు కలిగిస్తోందని ఆమె అన్నారు. బాధితురాలి తల్లిదండ్రులను పిలిపించి కేసు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి, బెదిరింపులు చేస్తున్నారని దాసరి ఉష ఆరోపించారు. అధికార గర్వంతో వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ, విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో బాధితులకు న్యాయం జరగాలంటే సంబంధిత వ్యక్తిని కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని, నేరస్తుడు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. "బీజేపీ చెప్పే 'సే బేటీ బచావో' నినాదం నేడు ప్రశ్నార్థకమైంది" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆడబిడ్డలకు రక్షణ కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ మహిళా కన్వీనర్ సిరవేణ స్వప్న, రామిళ్ళ శారద, అరుణ, శారద, రాజమ్మ, మొలుమూరి శేఖర్, అబ్దుల్ మాలిక్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో హనుమాన్ స్వాముల దీక్ష విరమణ కార్యక్రమం

**● ఆలయ ఈవో సుధాకర్ మోహన్**







**జమ్మికుంట మే 12 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంహనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయంలో హనుమాన్ స్వాముల దీక్ష విరమణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది సుమారు 4000 మంది స్వాములు మాల విరమణ గావించడం జరిగింది హనుమాన్ స్వాములకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా మినరల్ వాటర్ సదుపాయం మాల విరమణకు ప్రత్యేక ఏర్పాట్లు కోనేరు వద్ద షవర్ ద్వారా స్నాన ఘట్టాల ఏర్పాటుచేయడంజరిగిందిఅర్చకులు శేషం వంశీధర్ ఆచార్యులు ఎం నవీన్ కుమార్ శర్మ సిబ్బంది మల్లారెడ్డి మోహన్ సురేందర్.కార్యనిర్వాహణాధికారి మోహన్ ఆంజనేయ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# కొడుకు ఫోక్స్ కేసులో బండి సంజయ్ తీరు విస్మయం...

**● సీఎల్పీ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 12** కన్న కొడుకు ఫోక్సో కేసు వ్యవహారంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విస్మయం కలిగిస్తోందని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య హైదరాబాద్ లోని సీఎల్పీ లో జరిగిన మీడియా సమావేశం లో మండిపడ్డారు. బాధ్యతా యుతమైన ప్రజా ప్రతినిధిగా ఉన్న ఆయన ఇప్పటివరకు తన కుమారుడి పై నమోదైన కేసు విషయంలో స్పష్టంగా స్పందించలేదు. రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించే బండి సంజయ్ , ఇప్పుడు మాత్రం మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోంది. "హనీ ట్రాప్" పేరుతో అసలు కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన కుమారుడి తప్పును కప్పి పుచ్చేందుకు కేసును మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. నిజంగా తన కుమారుడు




నిర్దోషి అయితే, తాను విశ్వసించే శ్రీరాముడి పేరిట బహిరంగంగా ప్రమాణం చేసి చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చి ప్రమాణం చేస్తే మరింత స్పష్టత వస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం బండి భగీరథ్ పరారీలో ఉన్నాడని పోలీసులు వెల్లడిస్తున్నారు. ప్రజా స్వామ్యంపై విశ్వాసం ఉంటే వెంటనే అతడిని లొంగిపోయేలా చూడాలని , క్రమశిక్షణ గల నాయకుడైతే స్వయంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. బండి సంజయ్ తరచూ శ్రీరాముడి సుగుణాల గురించి ప్రజలకు బోధిస్తుంటారని , కానీ అదే విలువలను తన కుటుంబంలో అమలు చేయడంలో విఫల మయ్యారనే విమర్శలు వస్తున్నాయి. గత కొంత కాలంగా భగీరథ్ ప్రవర్తనపై సోషల్ మీడియాలో అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయని , మద్యం సేవించడం , దాడులకు పాల్పడడం , ఇప్పుడు లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం వంటి అంశాలు చర్చ నీయాంశంగా మారాయి. ఇంత జరుగుతున్నా బండి సంజయ్ స్పందించక పోవడం గమనార్హం. నీతి సూత్రాలు ఇతరులకు చెప్పడానికే కాకుండా,స్వయంగా ఆచరించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ఆయన విస్మరించి నట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా,కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరిగాయని,బాధితురాలు ,ఆమె కుటుంబ సభ్యులను బెదిరించారనే వార్తలు కూడా వెలువడుతున్నాయి. మీడియా మేనేజ్‌మెంట్‌కు కూడా ప్రయత్నాలు జరిగాయ నే ఆరోపణలు విని పిస్తున్నాయి.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు





**గరిడేపల్లి ప్రజావాణి మే 12** గరిడేపల్లి మండలంలోని గరిడేపల్లి గ్రామంలో గల మారుతి నగర్ లో పురాతన ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం అర్చన భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది అలాగే మారుతి నగర్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ అన్నదాన కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ ఉప సర్పంచ్ మాతంగి సంజీవ మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి వార్డ్ మెంబర్ చిక్కుల మట్టయ్య మేకపోతుల చంద్రయ్య పెండెం ధనయ్య షేక్ రాజ మహ్మద్ బండ్ల గోపాలరావు కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పలాస మున్సిపాలిటీ లో అక్రం ప్లాస్టిక్ వ్యాపారము కోసమని అందరికీ అన్ని ఇచ్చాము ...

- తాము చేస్తున్న అక్రం ప్లాస్టిక్ బిజ్ నెస్ ను ఆపలేరు?
- కొందరు మార్వాడీలు ధీమా వ్యక్తం చేస్తున్నారు..
- నాలుగు గౌడౌన్లకు వారానికి రెండు సార్లు ఇక్కడకు దిగుమతి అవుతున్నాయి
- కోట్ల రూపాయల అక్రమ ప్లాస్టిక్ బిజినెస్ సాగుతుంది.

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస జంట పట్టణాల్లో అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. కొందరూ మార్వాడీలు కొందరు స్థానిక రాజకీయ నాయకులు అండతో ఇక్కడ అక్రం ప్లాస్టిక్ వ్యాపారము సాగుతుంది. మున్సిపాలిటీ లో నీ. ముఖ్య అధికారుల అనుమతి తీసుకుని ఇక్కడ అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. జిల్లా





అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జరగకుండా నివారించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.



**తవణంపల్లి మే 12 ప్రజావాణి :** తవణంపల్లి మండల కేంద్రంలోని అరగొండలోని అర్ధగిరి కొండపై వెలసిన శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ చైర్మన్ రఘుపతి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కాణిపాకం ఆలయం నుండి తెచ్చిన పట్టు వస్త్రాలను పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అలాగే జిల్లా ఎస్పీ తుషార్ డూడి,కాణిపాకం ఆలయ చైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్, నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ లతో కలిసి స్వామివారికి సమర్పించారు. అనంతరం జైశ్రీరామ్, జై హనుమాన్ అను నామస్మరణంతో ఆలయాలు మారుమ్రోగాయ్, కొండ గట్టుపై శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి కాషాయవనంతో నిండిపోయి ఆధ్యాత్మిక శోభనం సంతరించుకున్నాయి. స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు, చెల్లించుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్త జన సంద్రమైంది అంజన్నను దర్శించుకునేందుకు గంటల తరబడి భక్తిశ్రద్ధలతో క్యూ లైన్ లో నిలబడి అంజన్నను దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు భక్తులు పరిసర గ్రామస్తులు పాల్గొన్నారు.

బుధవారం ,
మే 13, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్






**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,, మే 11:**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తాండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని పలు కీలక రికార్డులను,క్రైమ్ రిజిస్టర్లను మరియు పెండింగ్ కేసుల స్థితిగతులను ఆమె నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని,ముఖ్యంగా పట్టణంలో దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరగా పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని తాండూర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. స్థానిక మత పెద్దలు, ప్రముఖులతో తక్షణమే పీస్ కమిటీ(శాంతికమిటీ)సమావేశాలను ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనల్ అంశాలకు సంబంధించి పాత నేరస్తులు,రౌడీ షీటర్లు మరియు అనుమానితులపై నిరంతరం నిఘా ఉంచాలని,అవసరమైతే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని,రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి ,వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్,స్థానిక పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మేకలతండా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు డ్రైవర్లు మృతి.




**తిరుమలాయపాలెం, ప్రజావాణి, మే 12.** తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేకలతండా మెయిన్ రోడ్ వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగ్రా నుండి గుంటూరు వైపు బంగాళాదుంపల లోడుతో వెళ్తున్న లారీ నంబర్ ఏపీ 07 టీజీ 4389ను, వైజాగ్ నుండి చంద్రపూర్ వైపు బొగ్గు లోడుతో వస్తున్న లారీ నంబర్ ఏపీ 39 డబ్ల్యూ యం 1314 ఎదురెదురుగా ఢీకొన్నాయి.ప్రాథమిక సమాచారం మేరకు బొగ్గు లోడుతో ఉన్న లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో బంగాళాదుంపల లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడి వాహనంలో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మరోవైపు బొగ్గు లోడుతో ఉన్న లారీ ప్రమాదం అనంతరం మంటలకు ఆహుతి కావడంతో అందులో ఉన్న డ్రైవర్ సజీవదహనమై మృతి చెందినట్లు సమాచారం. బంగాళాదుంపల లారీలో ఉన్న క్లీనర్ శ్రీకాంత్ సింగ్‌కు రక్తగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం తరలించారు. క్లీనర్ శ్రీకాంత్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

# స్వర్ణగిరి హనుమంతునికి విశేష తిరుమంజన సేవలు...

- ఘనంగా సుగంధ జలాలతో తమల పాకులతో అభిషేకాలు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి ప్రతినిధి మే 12:**భక్తకోటి ఆరాధ్యదైవమైన శ్రీ ఆంజనేయ స్వామివారి పెద్ద జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజు ఉదయం భూలోక వైకుంఠంగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ కార్యసిద్ధి హనుమజ్జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించబడిన 40 అడుగుల ఎత్తైన శ్రీ కార్యసిద్ధి హను మంతుని విగ్రహానికి అర్చక వేద పండితులు ఆగమోక్తంగా విశేష పూజలు , తిరుమంజన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. మంగళ వాయిద్యాల నడుమ , వేద ఘోషల మధ్య ప్రారంభమైన ఈ మహోత్సవంలో ముందుగా స్వామివారికి పుణ్యాహవాచనం , సంకల్పం నిర్వహించి అనంతరం సుగంధ ద్రవ్యాలతో మహా అభిషేకం చేశారు. చందనం , కర్పూరం , కుంకుమ , పసుపు , తేనె , పాలు , పెరుగు , కొబ్బరి నీరు తదితర పవిత్ర ద్రవ్యాలతో స్వామి వారికి విశేష తిరుమంజనం నిర్వహించారు. అనంతరం తమలపాకులతో ప్రత్యేక అభిషేకం చేయగా, ఆ దివ్య దర్శనం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తిందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు.

# లింగ్య తండా వాసికి పీహెచ్‌డీ పట్టా

- కంప్యూటర్ సైన్స్‌లో బోడ సునీత ప్రతిభ



**చెన్నారావుపేట మే 12 ప్రజావాణి :**మండలంలోని లింగ్య తండాకు చెందిన బోడ సునీత కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టా పొందారు. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ జే ఎన్ టీయూ హెచ్ ఆమెకు ఈ డిగ్రీని ప్రదానం చేసింది. డాక్టర్ బి. క్రాంతి కిరణ్ మార్గదర్శ కత్వంలో పరిశ్రమ-నిర్దిష్ట ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ ఎన్‌హాన్స్‌మెంట్ కోసం డీప్ లెర్నింగ్-బేస్డ్ రికమండర్ ఫ్రేమ్‌వర్క్ అనే అంశంపై ఆమె పరిశోధన వ్యాసాన్ని సమర్పించారు.?పారిశ్రామిక రంగంలో భద్రతను పెంపొందించడం, ప్రమాదాల నివారణ మరియు కార్మికుల ఆరోగ్య రక్షణకు మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతను ఏ విధంగా అన్వయించవచ్చనే అంశంపై ఆమె లోతైన పరిశోధన చేశారు.సునీత ప్రాథమిక విద్యనంతా ప్రభుత్వ సంస్థల్లోనే పూర్తి చేయడం విశేషం. 6వ తరగతి నుండి ఇంటర్ వరకు మహబూబాబాద్‌లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివిన ఆమె, అనంతరం బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్, వాగ్దేవి కళాశాలలో పీజీ పూర్తి చేశారు. ఉన్నత విద్య కోసం భారత ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక నేషనల్ ఫెలోషిప్ కు కూడా ఆమె ఎంపికయ్యారు. గిరిజన తండా నుండి వచ్చి పీహెచ్‌డీ సాధించిన సునీతను గ్రామస్తులు, స్థానిక నేతలు అభినందించారు.

# పెద్దపల్లి నియోజకవర్గాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నాం..

- రూ. 6 కోట్లతో సబ్బితం గౌరి గుండాల జలపాతం అభివృద్ధి..
- పెద్దపల్లి ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాం..
- రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు..





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 12:**పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో రూ. 6 కోట్లతో గౌరి గుండాల జలపాతం అభివృద్ధి పనులకు ప్రభుత్వ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి అనంతరం మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశం సబ్బితం జలపాతం అని ఇది పెద్దపల్లి మండలం, సబితం గ్రామం సమీపంలో గట్టు సింగారం కొండల నుండి ఉద్భవించి, వర్షాకాలంలో (జులై నుండి నవంబర్ వరకు) ఆకట్టుకునేలా ప్రవహిస్తుంది. పెద్దపల్లి నుండి 15 కి.మీ దూరంలో ఉన్న ఈ జలపాతం, స్థానికంగా "గౌరీ గుండాలుగా పిలవబడుతూ, దట్టమైన అటవీ ప్రాంతంలో సందర్శకులను ఆకర్షిస్తోందని రాష్ట ప్రభుత్వం రూ. 6 కోట్లతో జలపాతం అభివృద్ధి చేయడం జరుగుతుందని గత పాలకులు ఈ జలపాతాన్ని ఎన్ని సార్లు సందర్శించిన తట్టెడు మట్టికూడా తీసిన పాపాన పోలేదని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత రూ. 6 కోట్లు వెచ్చించి అభివృద్ధి పరుస్తున్నామని అవసరమైతే జలపాతం అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చూపిస్తామని తెలిపారు. సబితం జలపాతాలు వర్షాకాలంలో గట్టుసింగారం కొండల నుండి నీరు ఉప్పొంగి ప్రవహించడంతో జలపాతాలలాగా మారి అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తాయి. దీనిని సందర్శించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకంగా ఆహ్లాదకరంగా తీర్చేందుకు జలపాతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా ప్లాస్టిక్ రా మెటీరియల్ తయారీ అవుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ చేసి ముడి సరుకులు తయారు చేసి టైల్స్, దారం వాటికి ఉపయోగిస్తారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ఈ యూనిట్ వలన పర్యావరణ కాలుష్యం తగ్గి పరిశుభ్రత పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ యూనిట్ మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో పని చేస్తుందని, దీనికి గ్రామస్థులు అందరు సహకరించని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తహసీల్దార్,పర్యాటక అధికారులు గ్రామ సర్పంచులు, కొమ్ము సుజాత,నూనె సరోజన,మునిసిపల్ చెర్మన్ నుగుల్లా మల్లయ్య, మార్కెట్ చెర్మన్ కూర మల్ల రెడ్డి,పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ వార్తను సరిచేసి పేపర్ రూపంలో పంపించండి

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం70 ఎకరాల మక్కా పంట బూడిద రైతులకు అండగా నిలిచిన

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- వావిలాలవంతడుపుల గ్రామాల రైతులకు తీవ్ర నష్టం
- బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి








**జమ్మికుంట మే 12 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం వావిలాలవంతడుపుల గ్రామాల మధ్య విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 70 ఎకరాల మక్కా పంట పూర్తిగా దగ్ధమై రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది గోపాల్పూర్ వంతడుపుల గ్రామాలకు చెందిన రైతులు కష్టపడి సాగు చేసిన పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారుప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని కాలిపోయిన పంట చేలను పరిశీలించారుబాధిత రైతులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతు ఏడిస్తే రాజ్యం బాగుపడదు కష్టపడి పండించిన పంట ఒక్కసారిగా కాలిపోవడం చాలా బాధాకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారుకన్నీటి పర్యంతమైన రైతులను ఓదార్చిన ఎమ్మెల్యేరైతులు అధైర్యపడొద్దు మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందిఅంటూ భరోసా ఇచ్చారువ్యవసాయ శాఖ విద్యుత్ శాఖ రెవెన్యూ అధికారులు వెంటనే పూర్తి స్థాయిలో నష్టం అంచనా వేసి జిల్లా అధికారులకు నివేదిక పంపాలని సూచించారు బాధిత రైతులకు త్వరితగతిన నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుమక్కల కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరుగుతోందిజమ్మికుంటహుజూరాబాద్ కమలాపూర్ మార్కెట్ యార్డుల్లో మక్కల కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఎమ్మెల్యే మండిపడ్డారు41 కిలోల బదులు 43--45 కిలోల వరకు వరి ధాన్యం తూకం వేస్తూ రైతులను మోసం చేస్తున్నారని రైతులు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో భరతా కొరత తీవ్రంగా ఉందని సరిపడా భరతా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిపేర్కొన్నారురైతుబంధు విడుదలలో జాప్యంసాగునీటి కొరత కరెంట్ సమస్యలుయూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారుఎద్దు ఏడిస్తే వ్యవసాయం ఏడుస్తుందిరైతు ఏడిస్తే రాజ్యం బాగుపడదుఅని మరోసారి గుర్తు చేశారురైతులను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మరింత కష్టాల్లోకి నెడుతుందని విమర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గ్రామాగ్రామాన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఆవేదన వ్యక్తంచేస్తున్నారని పేర్కొన్నారు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పర్యటనలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిల్ రమేష్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్ జావిద్ అలీ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఇల్లంతకుంట మండల పావని వెంకటేష్‌తో పాటు వావిలాల తదితర గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు

# మదర్ డెయిరీ అభివృద్ధికి కీలక ఒప్పందం...

- బీర్ల ఐలయ్య కృషితో మదర్ డెయిరికి భారీ ప్రోత్సహం.
- పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం-విప్ బీర్ల అయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 12**మదర్ డెయిరీ అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు మదర్ డెయిరీ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది.హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు వాకిటీ శ్రీహరి , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలాంబర్తి , మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , డైరెక్టర్లు , అలాగే ఎన్ డి డి బి సంస్థకు చెందిన సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ శ్రీధర్ , సౌత్ రీజినల్ హెడ్ ఆర్మీ జకబ్ , డిప్యూటీ జనరల్ మేనేజర్ మహేష్ కుమార్ పాల్గొని విస్తృతంగా చర్చలు జరిపారు. అనంతరం పరస్పర సహకార ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటీ శ్రీహరి , ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య పాత్ర పోషించారు. వారి సమన్వయంతో పాడి రైతు లకు మెరుగైన అవకాశాలు కల్పించడం , పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయడం , గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు అధికారులు మదర్ డెయిరీ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల చెక్కును మంత్రి వాకిటీ శ్రీహరి , విప్ బీర్ల ఆయిలయ్య చేతుల మీదుగా మదర్ డెయిరీ ప్రతినిధులకు అంద జేశారు. ఈ నిధులతో పాల సేకరణ కేంద్రాల విస్తరణ , శీతలీకరణ కేంద్రాల ఆధునీ కరణ , రైతులకు సాంకేతిక సౌకర్యాల కల్పన , పాడి పరిశ్రమ విస్తరణ , అలాగే పెండింగ్‌లో ఉన్న రైతుల బిల్లుల చెల్లింపులు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా పాడి రైతులకు ఆర్థికంగా మరింత లాభం చేకూరడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగు తాయని అధికారులు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణలో పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పాడి రైతులు ఆర్థికంగా బలప డాలంటే పాల ఉత్పత్తి రంగాన్ని ఆధుని కీకరించడం అత్యంత అవసరం. ఎన్ డి డి బి , మదర్ డెయిరీ మధ్య కుదిరిన ఈ ఒప్పందం రైతు లకు ఎంతో మేలు చేస్తుంది. రైతులకు సమయానికి బిల్లులు చెల్లించడం , పాల సేకరణను పెంచడం , ఆధునిక సదు పాయాలు కల్పించడం ద్వారా పాడి రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి యువతకు కూడా ప్రయోజనం చేకూరు తుందని పేర్కొన్నారు.

# మన ప్రజావాణి కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు...

- పార్కింగ్ గా మారిన మున్సిపల్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 12:**గత రెండు రోజుల క్రితం మన వార్త తెలుగు దినపత్రికలో ప్రచురితమైన మున్సిపల్ మడిగెల కథనానికి మంగళవారం రోజు భువనగిరి మున్సిపల్ కమిషనర్ , మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ , ఇతర అధికారులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక రామస్వామి హోటల్ ప్రక్కన ఉన్న మున్సిపల్ స్థలం పార్కింగ్ గా మారిన విషయం అందరికీ తెలిసిందే. అట్టి స్థలాన్ని నేడు మున్సిపల్ అధికారులు స్వయంగా విచ్చేసి స్థలాన్ని పరిశీలించి డిస్మెంటల్ చేయబడిన ఆటి స్థలాన్ని పునర్నిర్మానం చేసి మడిగెలు అనగా షాపులు నిర్మాణం చేసి అట్టి షాపులను స్థానిక ప్రజలకు కిరాయిలకు ఇచ్చే విధంగా చూసి మున్సి పాలిటీకి ఆదాయం చేకూరే విధంగా ప్రయత్నిస్తామని మున్సిపల్ కమిషనర్ రాజలింగం చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే మున్సిపల్ మడిగెలు ఖాళీగా ఉన్న వాటిని తక్కువ కిరాయిలకు ఇచ్చే విధంగా చూస్తామని పత్రికాముఖంగా తెలిపారు.

# బండి సాయి భగీరత్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- బండి సంజయ్ కేంద్ర హోమ్ శాఖసహాయక మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి
- టీఎం హెచ్ డి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి కుమార్ మాదిగ డిమాండ్



**జమ్మికుంట మే 12 (ప్రజావాణి):**మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేసిమైనర్ బాలికకుటుంబానికితెలంగాణపోలీస్. యంత్రాంగంరక్షణకల్పించాలనితెలంగాణ మాదిగ హక్కుల దండోరాకరీంనగర్. జిల్లాఅధ్యక్షులుపుల్లూరికుమార్. మాదిగదళితరత్నడిమాండ్. చేశారు మైనర్. బాలికకుమద్యంతాగించిఅత్యాచారానికిపాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడుబండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలిబండి సంజయ్ కేంద్ర హోమ్ శాఖసహాయక మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలిబండి సాయి భగీరథ తన తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నాడనే అండదండతో తాను చదువుకున్న విద్యాసంస్థలలో ర్యాగింగ్ లకు భౌతిక దాడులకు పాల్పడటం మద్యం మత్తులో తోటి విద్యార్థులపై అరాచకాలు చేయడం పరిపాటిగా మారిందన్నారుమైనర్ బాలికపై అత్యాచారం చేయడమే కాకుండా తమను హనీ ట్రాప్ చేశారని కేసును తప్పుదోవ పట్టించడానికి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారుసదరు బాధితురాలు 17 ఏళ్ల యువతీతన జీవితాన్ని భవిష్యత్తును పాడు చేస్తున్నాడని, మొయినాబాద్ ఫామ్ హౌస్ లో తనకు మద్యం తాగించిమద్యం మత్తులో తననుపలురకాల ఇబ్బందులు పెట్టారని తన తల్లితో కలిసి బెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుకి వస్తే పోలీసులు గంటల తరబడి నిరీక్షింపజేసి ఫిర్యాదు స్వీకరించారని చెప్పారు. రాష్ట్ర పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన సాయి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారుబేటి బచావో బేటి పడావో వంటి అనేక నినాదాలు ఇస్తున్న బిజెపి సంస్కారంరేపిస్టులకు సత్కారాలు చేయటం అత్యాచారాలు చేయడంతో వారికి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి చాటుకుంటున్నారని చెప్పారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశ ప్రజలను బుకాయిస్తున్నటువంటి మతోన్మాదులు మహిళల జీవితాలతో చలగాటమాడుతున్న పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కేంద్ర హోం మంత్రి రాష్ట్ర ప్రభుత్వ నేతలను, పోలీసులను ప్రభావితం చేయడమే కాకుండా బాధిత యువతి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారుఆ యువతికి ప్రాణహాని పొంచి ఉందని తక్షణమే బండిసాయి భగీరథను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుందన్నారుబండిసాయి భగీరథను అరెస్ట్ చేయకపోతే తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# ప్రజా పిర్యాదులను స్వీకరించి వారి సమస్యలకు పరిష్కారము చేయాలి

- మహిళా బాదితులకు సత్వర న్యాయం చేయాలి..
- గ్రేవ్ఎన్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి.
- జిల్లా ఎస్పీ పి కె.వి. మహేశ్వర రెడ్డి,
- కాశీబుగ్గ,టెక్కలి డీఎస్పీ కార్యాలయాలను వార్షికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ






**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళంజిల్లాలో.: వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ కాశీబుగ్గ మరియు టెక్కలి సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయాలను వార్షికంగా తనిఖీ చేసి పలు ముఖ్యమైన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది నుండి గౌరవ వందనం అందుకున్న జిల్లా ఎస్పీ ఆయా సబ్ డివిజన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, ఛార్జ్‌షీట్ల దాఖలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా సమీక్షించారు. కేసుల ఫైళ్లను పరిశీలించి, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. రౌడీషీటర్లకు క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలును వేగ వంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా పోక్సో, మహిళలపై నేరాలలో బాధితులకు న్యాయం చేకూరేలా దర్యాప్తు పారదర్శకం గా చేసి నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని, గంజాయి, ప్రాపర్టీ కేసుల దర్యాప్తును, వేగవంతంగా పూర్తి చేసి, పోక్సో కేసులలో నిర్ణీత గడువులో ఛార్జ్‌షీట్లు కోర్టులో దాఖలు చేయాలని ఆదేశించారు. ప్రాపర్టీ కేసులను చేధించి దొంగిలించబడిన ఆస్తులను రికవరీ చేయాలని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో నేర నియంత్రణకు పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, గస్తీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, అవసరమైన చోట డ్రోన్ సాయంతో నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పేకాట, గంజాయి, డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతా భావన పెంపొందించాలని, ప్రజా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, మహిళల భద్రత, సంబంధిత చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ తనిఖీల సందర్భంగా కాశీబుగ్గ డీఎస్పీ టి. భవాని, టెక్కలి డీఎస్పీ డి. లక్ష్మణరావు, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విస్తృత అవగాహన

- సారంగపల్లిలో పోలీసుల భారీ తనిఖీలు



**మందమర్రి, (మన ప్రజావాణి) మే 12:**మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలో మందమర్రి పోలీసులు మంగళవారం సాయంత్రం వేళ ఆకస్మిక కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి, ప్రజలకు భద్రతా భావాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. క్షుణ్ణంగా వాహనాల తనిఖీ చేసి 35 వాహనాలు సీజ్ చేశారు. సాయంత్రం గ్రామంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో పోలీసులు నాకాబందీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. బైకులు, ఆటోలను ఆపి వాటికి సంబంధించిన ఆర్.సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని 35 మోటార్ సైకిళ్లు, ఆటోలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఈ సందర్భంగా హెచ్చరించారు. తనిఖీల అనంతరం నిర్వహించిన సదస్సులో అధికారులు ప్రజలకు సైబర్ నేరాల ముప్పు గురించి వివరించారు: సైబర్ నేరగాళ్ల మాయలో పడకండి. ఓటిపి లేదా వ్యక్తిగత వివరాలు ఎవరికీ చెప్పవద్దు. ఆన్‌లైన్ లింకులు, వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దు. అవి మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురై డబ్బులు పోగొట్టుకుంటే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు లేదా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే 100 కి డయల్ చేయాలని కోరారు.

నేరస్తులను గుర్తించడంలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్స రమేష్ మందమర్రి సర్కిల్ ఇన్ స్పెక్టర్, జి. నరేష్ మందమర్రి ఎస్ఐ, శ్రీధర్ రామకృష్ణాపూర్ ఎస్ఐ, ఇతర 25 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం వేళ నిర్వహించిన ఈ తనిఖీలతో గ్రామస్తులు పోలీసుల పనితీరును అభినందించారు.



# పాలకులు మారినా మా తలరాతలు మారవా..?

- రేణుకుంటలో మంద కృష్ణ మాదిగకు VRA-JAC నాయకుల వినతి...
- అండగా ఉంటామని హామీ!



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):**రాష్ట్రంలో ఏళ్ల తరబడి ప్రజలకు సేవలందించి, నేడు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డ 3,797 మంది వీఆర్ఏల (VRA) ఆకలి కేకలు ప్రభుత్వానికి వినిపించడం లేదా అని కరీంనగర్ జిల్లా VRA-JAC నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణుకుంట గ్రామానికి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ను శనివారం రోజున కలిసి వినతి పత్రం సమర్పిస్తూ తమ ఆవేదనను వెళ్లగక్కారు. ఈ సందర్భంగా VRA-JAC కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బోయిని వల్లభాయ్ పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్రె దేవదాసు మాట్లాడుతూ... 2020లో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన సమయంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తామని చెప్పిన పాలకులు, నేడు మాట తప్పుతున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ వీఆర్ఏలకు ఉద్యోగాలిచ్చి, కేవలం 3,797 మందిని సాంకేతిక కారణాల పేరుతో పక్కన పెట్టడం దారుణమన్నారు. గత నాలుగేళ్లుగా విధులు లేక, జీతాలు అందక వేలాది కుటుంబాలు పస్తులుంటున్నాయని, వారి ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వయస్సు మళ్లిన వారు, విద్యార్హతలు ఉన్న వారు ఇలా ప్రతి ఒక్కరినీ పరిగణనలోకి తీసుకుని మిగిలి ఉన్న వారందరికీ తక్షణమే వివిధ ప్రభుత్వ శాఖల్లో పోస్టింగ్‌లు ఇచ్చి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వీఆర్ఏల గోడును విన్న మంద కృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి కళ్లు, చెవుల్లా పనిచేసిన వీఆర్ఏలను విస్మరించడం బాధాకరమని అన్నారు. 3,797 మంది వీఆర్ఏల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, బాధితులకు న్యాయం జరిగే వరకు తాను అండగా ఉండి పోరాడుతానని హామీ ఇచ్చారు.

# పారిగాన్ గ్రామంలో ప్రారంభమైన తునికి ఆకుల సేకరణ



**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్ మే 12:**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (టీ ) మండలం పారిగాన్ గ్రామంలో మంగళవారం నుంచి తునికి ఆకుల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కలేదార్ కొండగూర్లే కొండయ్య మాట్లాడుతూ, నాణ్యమైన ఆకులతో ఒక కట్ట సిద్ధం చేస్తే రూ 3.40 చెల్లించనున్నట్లు తెలిపారు, ఆకులు దెబ్బతినకుండా జాగ్రత్తగా కట్టలు తయారు చేయాలని కార్మికులకు అవగాహన కల్పించారు. తునికి ఆకుల సేకరణ ప్రారంభం కావడంతో గ్రామస్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రతి ఏడాది ఈ సీజన్‌లో సేకరణ ద్వారా కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూరుతుందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఏడాది అడవుల్లో ఆకుల లభ్యత మెరుగ్గా ఉండటంతో మంచి ఆదాయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విప్ వ్యక్తిగత సహాయకులు (పిఏ) సంతోష్ జన్మదిన వేడుకలు...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 12.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వ్యక్తిగత సహాయకులు పీఏ సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో తోటి సిబ్బంది , అభిమానుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బీర్ల అయిలయ్య వ్యక్తిగత సహాయకులుగా ఎంతో మంది బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు , ఎల్ఓసీలు అందేలా కృషి చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్న సంతోష్ మరెన్నో సేవా కార్య క్రమాలు చేస్తూ ప్రజల ఆదరణతో ఆనందంగా , ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ వేడుకలో పీఏ ఉపేందర్ , పీఆర్వో ఆదిమూలం సురేష్ , జాంగిర్ , కిషన్ , నవీన్ , అజయ్ , త్రివేది , మణికంఠ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఘనంగా గంగ జాతర.



**తిరుపతి మే 12 ప్రజావాణి:** తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర లో వింత వేషధారణలు కలిగిన పండుగ దక్షిణాది రాష్ట్రాల నుంచి భక్తులు పాల్గొంటారు. వారం రోజులపాటు జరిగే జాతరలో భక్తులు విచిత్ర వేషధారణలో అమ్మవారిని దర్శిస్తారు. వింత ఆచారాలు, వింత వేషధారణలు కలిగిన జాతర మరెక్కడ చూడలేము దచ్చినాది రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొనే పండుగకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 1000 ఏళ్ల పూర్వం నుంచి వస్తున్న ఆచారమా అంటే కాదనే సమాధానం వినిపిస్తుంది కొన్ని శతాబ్దాల నుంచి ఈ జాతర వైభవంగా జరుగుతోంది. ఈ జాతరలో తిరుపతి వాసులు ఎంతో ప్రత్యేకంగా జరుపుకుం టారు. ఒక్కరోజు ఒక్కో వేషధారణలు భక్తులు ఆలయానికి రావడం విశేషం. అనంతరం తిరుపతి నగరానికి చెందిన కళాకారులు కలకటరెడ్డప్ప చిత్రగుప్తుని వేషధారణ అలాగే షాంబోలు హరినాథ్, యమధర్మరాజు వేషధారణలో భక్తులను ఆకట్టుకున్నారు. అలాగే జాతరకు విచ్చేసిన ప్రముఖులు రాజకీయ నాయకులు భక్తులను కలిసి వేషధారణతో భక్తులు ఆకర్షించే విధంగా కళాకారులుగా నిలిచారు. అనంతరం పలువురు భక్తులు వారి వద్ద నిలబడి ఫోటోలకు దిగారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే12 (ప్రజావాణి )**లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (12.05.2026) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుత ున్నాయి. బయలువీరభద్రస్వావి ువారు శివభక్త గణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాల కుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్ర స్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాల లో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# పట్టణ అధ్యక్షులు తిరుమల్ రెడ్డి కి ఘన సన్మానం

- మందమర్రి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) మే 12:**మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన మంద తిరుమల్ రెడ్డి కి సోమవారం రోజున మందమర్రి ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. పాత బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారికి శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల యువ జన అధ్యక్షులు గరిగే సుమన్ ముదిరాజ్, నెల్లి రాయలింగు, కట్ల శ్రీను, కార్తీక్, శ్రీను, గరిగంటి మహేష్, పోల్ సంపత్, లింగయ్య, గోపిశెట్టి వీరన్న, గోనెల శ్రీను, రంజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుర్తి మోడల్ స్కూల్ లో కిచెన్ షెడ్ ప్రారంభోత్సవం

● గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ గౌడ్ టేకుర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డిఅయిలయ్య





**జమ్మికుంట మే 12 (ప్రజావాణి):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విద్యాశాఖ మే 11 నుండి మే 17 వరకు విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నది దీనిలో భాగంగా మొదటి రోజు తెలంగాణ మోడల్ స్కూల్ టేకుర్తిలో తెలంగాణ విద్యాశాఖ,సర్వ శిక్ష అభియాన్ గ్రాంట్స్ తో నిర్మించబడినటువంటి కిచెన్ షెడ్డును గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ గౌడ్ టేకుర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డిఅయిలయ్య ప్రారంభించడం జరిగిందిఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యా వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు విద్యా సంబంధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మొదటి రోజు నిర్మించబడినటువంటి కిచెన్ షెడ్డును ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలియజేశారుఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్ తిరుపతిరెడ్డి టేకుర్తి ఉపసర్పంచ్ ప్రవీణ్ గ్రామ సెక్రటరీ సురేష్ టేకుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు జైపాల్ రెడ్డి,ప్రసాద్ నూనె రమేష్ సంధ్యారాణి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా తుర్క కాశ సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ





**చెన్నారావుపేట మే 12 ప్రజావాణి** మండల కేంద్రంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో తుర్క కాశ సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బడే సాబ్ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ..? కలిసికట్టుగా సంఘాన్ని బలోపేతం చేయాలి సంఘం అభివృద్ధికి, బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో, కలిసికట్టుగా పనిచేయాలని బడే సాబ్ పిలుపునిచ్చారు. సామాజికాభివృద్ధి కోసం సంఘం చేపట్టే కార్యక్రమాల్లో సభ్యులందరూ చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తుర్క కాశ సోదరులకు, గ్రామస్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ జెండా ఆవిష్కరణలో రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పలువురు నాయకులు పటాన్ యాకూబ్ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు ?సయ్యద్ బషీర్ మండల ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా పాత ముగ్ధంపురం గ్రామ అధ్యక్షుడు ?షేక్ కయ్యూమ్ గ్రామ ఉపాధ్యక్షుడు, షేక్ పెద్ద ఖరీం, షేక్ యాకుబ్, సయ్యద్ అంకుస్, షేక్ కాశిమ్, సయ్యద్ హుస్సేన్, పఠాన్ హుస్సేన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో ఆధ్యాత్మిక శోభ..

- భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు!
- మారుతీ నామస్మరణతో మారుమోగిన వీధులు..
- ఘనంగా అన్నదాన కార్యక్రమం



**మన ప్రజావాణి ప్రతినిధి చిగురుమామిడి, మే 12:**చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. మంగళవారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ప్రముఖ వేద పండితులు గుజ్జ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి మహా హారతులు సమర్పించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ వీధుల గుండా హనుమాన్ స్వామి చిత్రపటంతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. యువకులు, భక్తులు భజనలు చేస్తూ "జై శ్రీరామ్.. జై హనుమాన్" నినాదాలతో గ్రామమంతా మార్మోగించారు. ఊరేగింపుతో ఇందుర్తి గ్రామం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకలను విజయవంతం చేయడంలో గ్రామ ప్రజలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు విశేష కృషి చేశారు. హనుమాన్ నామస్మరణతో ఇందుర్తి గ్రామం మొత్తం ఆధ్యాత్మిక క్షేత్రంలా మారిపోయింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల చిక్కుముడి వీడే వేళజూన్ 2న శుభవార్త చెబుతామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**జమ్మికుంట మే 12 (ప్రజావాణి):**తెలంగాణ జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇళ్ల స్థలాల వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు తీపి కబురు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈనెల 21న నిర్వహించనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఇళ్ల స్థలాల అంశంపై లోతుగా చర్చించి చట్టబద్ధత కల్పించే విధంగా నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేస్తూ, దీనిపై ప్రత్యేకంగా క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు సీఎం పేర్కొన్నారు. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీధర్ బాబు జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా జూన్ 2 లోపు తుది నిర్ణయం తీసుకుని అర్హులైన జర్నలిస్టులకు లబ్ధి చేకూరుస్తామని ముఖ్యమంత్రి వివరించారు

# ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు.

- క్షేత్రస్థాయిలో పర్యటించి, కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలి.
- ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు తలెత్తితే పూర్తి బాధ్యత కలెక్టర్లదే
- గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలి.
- ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు..
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 12):** రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రోజు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ధనసరి సీతక్క, ఎంపీ వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు తదితర అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్ తదితర భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు.మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన చోట పోలీస్ శాఖ సహకారంతో కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా పూర్తి బాధ్యత సంబంధిత జిల్లా కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఇకముందు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రికి తెలిపారు. గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా వాహనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేలా ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని చెప్పారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతున్నామని, అవసరమైన చోట తాత్కాలిక నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధాన్యం, మొక్కజొన్న సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు,జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖరీఫ్ సాగు సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, సీడ్ కార్పొరేషన్, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన గోదాములు, సీడ్ షాపులపై నిరంతరం తనిఖీలు నిర్వహించి విత్తనాల నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన విత్తన షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొంతమంది వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ రైతులను మభ్యపెట్టి నకిలీ విత్తనాలను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి మోసాలను అరికట్టేందుకు రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు వేదిక సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు లు పాల్గొని గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు చేపట్టిన చర్యల అనంతరం క్రమం తప్పకుండా మీడియా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలపై సమాచారం అందించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులను అప్రమత్తం చేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతు రిజిస్ట్రీని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచిస్తూ, ప్రతి ఏఈవో రోజుకు 20 రైతు రిజిస్ట్రీలు, ప్రతి ఎంఏవో 30 రైతు రిజిస్ట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సాగు ప్రారంభానికి ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతు రిజిస్ట్రీ ఆధారంగానే అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరా నిర్వహించబడుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, వ్యవసాయ, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో స్నేహ సంఘం ముందస్తు అవగాహన సదస్సు

- మే 2 నుంచి జూన్ 10 వరకు కిశోర బాలికలకు సమ్మర్ క్యాంపులు
- 13 అంశాలపై ప్రత్యేక శిక్షణ: డీపీఎం రేణుక







**చెన్నారావుపేట మే 12 ప్రజావాణి :**మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్ ఆధ్వర్యంలో 'స్నేహ' సంఘం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఏ డీపీఎం రేణుక గారు మాట్లాడుతూ.. 14 నుంచి 18 ఏళ్ల లోపున్న కిశోర బాలికల కోసం వేసవి సెలవుల్లో ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు జరిగే ఈ క్యాంపుల్లో బాలికల ప్రవర్తన, ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొత్తం 13 ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించనున్నారు. గత ఏడాది జల్లి గ్రామంలో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, ఈ ఏడాది మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా భారీగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ, తహసీల్దార్ సీడీపీఓ లతో పాటు సఖి టీం సభ్యులు, షీ టీమ్స్ ఏపీడీలు పాల్గొన్నారు. బాలికల రక్షణ, మానసిక వికాసం కోసం అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు.. లక్ష్యం పూర్తి చేయాలి!

● సమస్యాత్మక కేంద్రాలకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ● కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా




**మన ప్రజావాణి ప్రతినిధి(చిగురుమామిడి), మే 12:**అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశించారు. ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో నూరు శాతం టార్పాలిన్ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అధికంగా ధాన్యం వచ్చే కేంద్రాల సమీపంలో తాత్కాలిక నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భారీ స్థాయిలో ధాన్యం సేకరణ జరిగే అవకాశం ఉన్నందున అదనపు గోదాములు, నిల్వ కేంద్రాలను ముందుగానే గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలోని ఏడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు.ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు అధికంగా ఉన్న ప్రతి కేంద్రానికి ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ బృందంలో పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖల అధికారులు ఉండటంతో పాటు ప్రత్యేక అధికారిని కూడా నియమిస్తామని తెలిపారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్డీవో రమేష్ బాబు, పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డీఎం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

బుధవారం, మే 13, 2026 | ప్రజావాణి తెలుగు దినపత్రిక | 10

# అప్పు పుట్టదు, సర్కార్ పైసా విదిల్చదు
# వడ్డీలు, జీతాలు ఇవ్వలేని దుస్థితిలో జీహెచ్ఎంసీ

హైదరాబాద్:జీహెచ్ఎంసీ భారీగా ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయింది. దీన్ని ప్రభుత్వమే భరించాలంటూ సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) కమిటీ చేసిన సిఫార్సుకు ప్రభుత్వ మొండిచేయి చూపడం బల్దియాను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అప్పులకు నెలవారీ కిస్తీలు చెల్లించడమే కష్టంగా ఉంది. జీహెచ్ఎంసీలో ఉద్యోగులకు జీతాలివ్వడం కూడా సమస్యగా మారిందని, ఇక పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణం, పౌర సేవల సంగతేంటని జీహెచ్ఎంసీ భయపడిపోతోంది.ఎస్సార్డీపీ, ఎస్ఎన్డీపీ, సీఆర్?ఎంపీ : గత సర్కారు హయాంలో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం పేరుతో పెద్దఎత్తున పైవంతెనలు, అండర్ పాస్‌లు నిర్మాణమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యకమం పేరుతో వరద నాలాలను నిర్మించారు. సీఆర్ఎంపీ (రహదారుల సమగ్ర నిర్వహణ కార్యక్రమం) పేరుతో ప్రధాన రహదారుల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. ఇలా ఈ మూడు కార్యక్రమాలకు జీహెచ్ఎంసీ ఐదు సార్లు మొత్తం రూ.4,900 కోట్లు బ్యాంకు రుణాలు తీసుకుంది. 2033 వరకు రుణాలకు



ప్రతినెలా రూ.110 కోట్ల కిస్తీ చెల్లించాలి. గుత్తేదారులకు పెండింగు బిల్లులు ఇవ్వడం కోసం ఇటీవల మరో రూ.300 కోట్ల బ్యాంకు రుణం తీసుకుంది. దీంతో మొత్తం బల్దియా తలపై ప్రస్తుతం రూ.5,200 కోట్ల అప్పులున్నాయి.పన్ను ఎలా కడతారని అధికారుల సందేహం : హైదరాబాద్ పరిధిలో మూడు కార్పొరేషన్ల విభజన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సీజీజీ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నిపుణులతో కమిటీ నియమించింది. అప్పులను ప్రభుత్వం భరించాలని కమిటీ సిఫార్సు చేసింది. కానీ ఆ విజ్ఞప్తిని పట్టించుకునేవారే లేరు. హైదరాబాద్ లోని ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల పన్ను బకాయిలను చెల్లిస్తామని సర్కారు భరోసా ఇచ్చింది. కానీ ఆర్థిక ఇబ్బందుల్లో సంస్థలు ఎలా పన్ను కడతాయని అధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.గతేడాదిలో రూ.3 వేల కోట్ల నిధులు విడుదల : ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా విడుదల : ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భాగంగా జీహెచ్ఎంసీకి వాటాగా అందాల్సిన స్టాంప్ డ్యూటీ సర్ ఛార్జీ బకాయిలూ కొన్ని ఏళ్లుగా విడుదల కావట్లేదు. గత సంవత్సరం రూ.3 వేల కోట్ల నిధులను విడుదల చేయడంతో బల్దియా ఊపిరి పీల్చుకుంది. నెలల వ్యవధిలోనే సర్కారు మళ్లీ ఆ నిధులను వెనక్కి తీసుకుంది. ఎప్పుడు తిరిగిస్తుందనే హామీ కూడా ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు.2026-27 ఆర్థిక ఏడాది ప్రతిపాదనలపై చర్చ జరగలేదు : అప్పటి మేయర్? గద్వాల్? విజయలక్ష్మి గతంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరం పద్ద ప్రతిపాదనలపై చర్చ జరగలేదు. దీంతో రూ.11.460 కోట్ల ముసాయిదా పద్దును పచ్చజెండా ఊపుతూ సంతకాలు చేశారు. త్వరలోనే ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి పద్దుపై చర్చ నిర్వహిస్తామని గతంలో అన్నారు. ఆ సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం తీసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని బల్దియా స్పష్టం చేసింది. కానీ పద్దుతో కాకుండా మరో 22 తీర్మానాలు సమావేశంలో ఆమోదముద్ర పొందాయి. గతంలో జీహెచ్?ఎంసీ వెబ్‌సైట్‌లో కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాల అమలు, సంరక్షణ, నిర్వహణ సేవలందించే సంస్థల కోసం టెండరు పిలవాలని నిర్ణయం తీసుకున్నారు. మూడేళ్ల కాలపరిమితికి సేవలందించే సంస్థలను ఆహ్వానిస్తూ టెండరు పిలవాలని అప్పుడే నిర్ణయం తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు ఏదీ లేదు.

# నీట్ పరీక్ష రద్దుపై కేంద్రం బాధ్యత వహించాలి



హైదరాబాద్, మే 12: దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర మానవ వనరుల శాఖ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు.దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబ ంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం



హైదరాబాద్, మే12 : తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్) వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సులు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు. జర్మనీలో రోగులతో సంభాషించడానికి జర్మన్ భాష అత్యంత అవసరమని, అందుకే నర్సులకు 'దీ2' స్థాయి వరకు భాషా శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి కింద, అభ్యర్థుల వీసా, ఇతర ఖర్చులపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తోందని హామీ ఇచ్చారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ సంస్థ అయిన 'టామ్‌కామ్' ద్వారా ఈ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జర్మన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, శిక్షణ పొందిన విద్యార్థులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శిక్షణలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరో కొత్త ఫ్లైఓవర్.. 1.8 కి.మీ, 6 లైన్లతో, ఈ ప్రాంతంలోనే

హైదరాబాద్ :మహా నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే అనేక ప్రాంతాల్లో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించింది. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఉత్తర తెలంగాణకు వెళ్లే వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు సికింద్రాబాద్ నుంచి రెండు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తోంది. ఇక తెలుగు రాష్ట్రాల మధ్య కీలకమైన హైదరాబాద్ విజయవాడ హైవేపై ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. దాంతో పాటుగా కొత్త స్కైవాక్‌లు కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది.తాజాగా.. హైదరాబాద్ నగరంలో మరో కొత్త ఫ్లైఓవర్‌ను వాహనదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఆల్విన్ కాలనీ నుంచి మియాపూర్ వరకు కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ.530 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం



తాజాగా పరిపాలనాపరమైన అనుమతులను మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో కూకట్‌పల్లి, మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఉపశమనం లభించనుంది.ఈ కొత్త ఫ్లైఓవర్‌ను అంజయ్య నగర్ మీదుగా నిర్మించనున్నారు. దీని మొత్తం పొడవు 1.8 కిలోమీటర్లు కాగా.. 24 మీటర్ల వెడల్పుతో 6 లైన్ల మార్గంగా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ.530 కోట్లలో.. కేవలం నిర్మాణ పనుల కోసమే రూ.330 కోట్లు ఖర్చు చేయనున్నారు. మిగిలిన రూ.200 కోట్లను నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, నష్టపరిహారం కోసం కేటాయించారు. పరిపాలన అనుమతులు రావడంతో జీహెచ్ఎంసీ అధికారులు త్వరలోనే భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి టెండర్ల ప్రక్రియను ప్రారంభించనున్నారు.ప్రస్తుతం గాజులరామారం, షాపూర్ నగర్, జీడిమెట్ల, చింతల్ ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు మియాపూర్ లేదా పటాన్‌చెరు వెళ్లాలంటే బాలానగర్, వై జంక్షన్, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్ సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే.. జగద్గిరిగుట్ట మీదుగా వచ్చే వాహనాలు నేరుగా ఆల్విన్ కాలనీ చేరుకొని అక్కడి నుండి ఫ్లైఓవర్ ద్వారా మియాపూర్‌కు చేరుకోవచ్చు. దీనివల్ల ప్రధాన రహదారిపై రద్దీ తగ్గి, ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్, జేఎన్టీయూ జంక్షన్ల వద్ద ఉండే ట్రాఫిక్ తిప్పలకు ఈ వంతెన చెక్ పెట్టనుంది. జూన్‌లో పనులు ప్రారంభం కానుండగా.. త్వరలోనే వాసుల ట్రాఫిక్ కష్టాలు తీరిపోనున్నాయి.

# ప్రత్యక్ష జనగణనకు ఒక్కో ఫ్యామిలీకి గంట సమయం ప్రతి కట్టడానికీ ప్రత్యేక నంబర్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో జనాభా 3.86 కోట్ల వరకు ఉంటుందని జనాభా లెక్కల విభాగం ప్రాథమికంగా అంచనా వేసింది. దీన్నే ప్రాతిపదికగా తీసుకుని జనాభా లెక్కల సేకరణ మొదటి దశ కార్యక్రమంలో భాగంగా ప్రత్యక్షంగా ఇంటింటి వివరాల నమోదు సోమవారం ప్రారంభమైంది. ఈ జనాభా లెక్కలు జూన్? 9వ తేదీ వరకు ప్రతి ఇల్లు, కట్టడం, వాటిలో ఉన్న సౌకర్యాలు, కుటుంబ యజమాని పేరు, సెల్ నంబరును గణకులు సేకరిస్తారు. దీనిలో భాగంగా మే 11 నుంచి మూడు రోజుల పాటు ప్రతి గణకుడు తనకు కేటాయించిన ప్రాంతమంతా తిరిగి ప్రతి కట్టడం గోడపై జనగణన నంబరు వేయాలి.మూడు రోజుల తర్వాత మళ్లీ ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. గత నెల 26 నుంచి ఈ నెల 10 వరకు స్వీయగణనకు కేంద్రం అవకాశం కల్పించింది. కానీ దీనిలో కేవలం 5.20 లక్షల కుటుంబాలే నమోదు చేసుకున్నాయి.



విశేషమేంటంటే మే 10వ తేదీన ఒక్కరోజే 1.50 లక్షల కుటుంబాలు స్పందించి వివరాలు నమోదు చేశాయని జనాభా లెక్కల సేకరణ అధికారులు పేర్కొన్నారు.స్వీయగణనలో అంతంతమాత్రంగానే నమోదు : ఎంతో కీలకమైన జనాభా లెక్కల సేకరణలో స్వయంగా భాగస్వామ్యం పంచుకునేందుకు రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి తక్కువగానే కనిపించింది. రాష్ట్రంలో ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయగణన (వ్యక్తిగత నమోదు/ సెల్ఫ్ ఎన్యూమ రేషన్-ఎన్ఈ) ప్రక్రియ మే 10వ తేదీన ముగిసింది. అయితే ఈ నెల 9 వరకు 3.70 లక్షల కుటుంబాలు తమ వివరాలను సొంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, చివరి రోజు ముగిసేసరికి ఆ సంఖ్య 5.20 లక్షలకు చేరింది. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌హరియాణా, మధ్య ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్ గఢ్ ఇలా తదితర రాష్ట్రాల్లో ఎస్ఈలో 85 లక్షల కుటుంబాలు సొంతంగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాయి.తెలంగాణ జనాభా సుమారు 3.60 కోట్లకు పైగా ఉంటుందని, దానిలో కుటుంబాల సంఖ్య 1.30 కోట్లని అనధికారిక అంచనా. వీరిలో పది శాతం కుటుంబాలైనా సొంతంగా వివరాలను నమోదు చేస్తాయని వేసిన అధికారుల అంచనాలు నెరవేరలేదు. ఎస్ఈ ప్రక్రియ స్వచ్ఛందమని ప్రకటించడంతో 97 శాతం మంది ఈ జనాభా లెక్కలను సీరియస్?గా తీసుకోలేదని అధికారులు భావిస్తున్నారు.రాష్ట్రంలో 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నా : తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారు. వారిలో సగం వరకైనా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయకపోవడంపై కేంద్ర జనాభా లెక్కల విభాగం ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. ఇక ఐటీ రంగ ఉద్యోగుల్లో ఎక్కువ శాతం మంది రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోకి వచ్చే హైదరాబాద్ నగర ప్రాంతాల్లోనే పని చేస్తున్నారు. కానీ ఈ రెండు జిల్లాల్లో 76 వేల మంది మాత్రమే ఆన్‌లైన్‌లో తమ కుటుంబ వివరాలను నమోదు చేశారు.

# 'అధికార అండతోనే కోదాడలో మున్సిపాలిటీ స్థలాల కబ్జా'

కోదాడ, మే 12 : అధికార పార్టీ నాయకుల అండతో మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్రమంగా కబ్జాలు చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని, నిలువరించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బీఆర్ఎస్ కోదాడ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్ హెచ్చరించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులో లక్షల రూపాయల విలువ చేసే మున్సిపాలిటీ స్థలంలో అధికార పార్టీ నాయకుడు ఏకంగా భారీ డబ్బా కొట్టును ఏర్పాటు చేసి వారం రోజులు అవుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితోనే కమిషనర్ తాత్సారం చేస్తుందన్నారు.ఇప్పటికే పలుమార్లు సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, ఆ వార్డు ప్రజలు కమిషనర్, ఆర్డీఓకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం



లేదని విమర్శించారు. దీంతో పాటు సూర్యాపేట వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలంలో మట్టి పోసి ఆక్రమించుకుంటున్నారని ఈ అంశంలో జల వనరుల శాఖ అధికారులు గానీ, మున్సిపాలిటీ అధికారులకు గానీ చీమ కుట్టినట్టైనా లేదన్నారు. ఈ దురాక్రమణ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యంబాబు, కౌన్సిలర్ చీమ నరేశ్, సంపేట ఉపేందర్, ఇమ్రాన్ ఖాన్, చలిగంటి వెంకట్, మాదల ఉపేందర్, గౌర్రె రాజేష్, చీమ శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రైతు పండిస్తే.. లాభం మిల్లర్లకేనా



బీబీనగర్, మే 12 : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బీబీనగర్ మండలంలోని మగ్గంపల్లి, పెద్ద పలుగు తండా, చిన్న రావులపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా ధాన్యం రాశులు అలాగే ఉండిపోవడం, లారీలు రాకపోవడం, మిల్లర్లు ధాన్యం ఎత్తకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల పక్షాన నిలవాల్సిన అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వర్షాల భయంతో రైతులు ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎ గ్రేడ్ గా ధృవీకరించిన ధాన్యాన్ని మిల్లర్లు బీ గ్రేడ్‌గా చూపిస్తూ ధరలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు తమకు వాపోయినట్లు పేర్కొన్నారు.

# నాపై నమోదైన కేసును కొట్టివేయండి

హైదరాబాద్ :కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌తెలంగాణహైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 14న వెకేషన్ బెంచ్‌లో పిటిషన్? విచారణకు రానుంది.ఇరువైపులా కేసు నమోదు : బండి భగీరథ్ తన కుమార్తెను వేధిస్తున్నాడంటూ 17 సంవత్సరాల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్?లోఈ నెల 8న కేసు నమోదైన సంగతి తెలిసిందే. మరోవైపు ఆ బాలిక, ఆమె తల్లి తనను నగదుకోసం బెదిరిస్తున్నారంటూ బండి భగీరథ్



ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8వ తేదీనే కరీంనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కేసు ముందుకు : రాజకీయంగా దుమారం రేపిన కేసు దర్యాప్తు పురోగతిని సమీక్షించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. డీజీపీ సీవీ ఆనంద్‌ను పిలిపించి కేసు వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల 8న బండి భగీరథ్?పై పోక్సో కేసు నమోదయిందని, ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనలో పోలీసులు నిమగ్నం కావడంతో దర్యాప్తు ఆలస్యమైందని డీజీపీ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. కేసు దర్యాప్తులో అలసత్వం వహించకుండా, పారదర్శకంగా విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్?కు కేసు బాధ్యతలు అప్పగిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్? ఉత్తర్వులు జారీ చేశారు.మరోసారి విచారణ చేసి వాంగ్మూలం నమోదు : కేసు దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై డీసీపీ రితిరాజ్ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలిపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్‌తో పాటు ఆ సమయంలో వారితో ఉన్న ఇతరుల వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. ఇవాళ బాలికను మరోసారి విచారించి వాంగ్మూలం నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కేసు దర్యాప్తునకు కార్యాచరణ సిద్ధం చేశామన్న డీసీపీ, సాధ్యమైనంత త్వరగా కేసును పూర్తి చేస్తామని వెల్లడించారు.



# మాజీ ఛాంపియన్‌కు వైల్డ్ కార్డ్.. టాప్ సీడ్స్‌కు తిప్పలేనా..!

మట్టికోర్టు పోరాటాలకు నెలవైన ఫ్రెంచ్ ఓపెన్ (ఖీతీవఅష్త్ర రాజూవఅ)కు మరో ఆరు రోజులే ఉంది. ఇప్పటికే టాప్ సీడ్స్ జన్నిక్ సిన్నర్, జ్వెరెవ్, స్వియాటెక్‌లు తమవైన వ్యూహాలతో బిజీగా ఉండగా.. టోర్నీని మరింత ఆసక్తిగా మార్చేందుకు నిర్వాహకులు వైల్డ్ కార్డ్ ఎంట్రీలు ఖరారు చేశారు. మాజీ ఛాంపియన్ స్టాన్ వావ్రింకా , ఒకప్పటి సెమీస్ ఆడిన గేల్ మోన్‌ఫిల్స్‌కు ఆడే అవకాశమిచ్చింది. మహిళల విభాగంలో ఎనిమిది మంది వైల్డ్ కార్డ్ ఎంట్రీతో ఫ్రెంచ్ ఓపెన్ ఆడనున్నారు. రొలాండ్ గరోస్ టోర్నమెంట్‌కు వైల్డ్ కార్డ్ ఎంట్రీ సాధించిన వెటరన్ వావ్రింకా ప్రస్తుతం 125వ ర్యాంక్. కానీ, ఈ ఈవెంట్లో అతడు గుర్తుండిపోయే ప్రదర్శనలు చేసిందుకు ఈసారి నిర్వాహకులు అవకాశమిచ్చారు. 2015లో క్వార్టర్స్‌లో రోజర్ ఫెదరర్‌ను ఓడించిన ఉత్సాహంతో.. ఫైనల్లో నొవాక్ జకోవిచ్‌ను చిత్తు చేసి టైటిల్ కొల్లగొట్టాడీ స్విట్జర్‌లాండ్ స్టార్. గేల్ విషయానికొస్తే.. ఈ ఫ్రెంచ్ ఆటగాడు 2008లో సెమీస్ వరకూ వెళ్లాడు. కానీ, ఫెదరర్ జోరుకు నిలవలేక చేతులెత్తేశాడు.

# సవాల్ విసిరి చతికిలబడిన పాకిస్థాన్..

## • తొలి విజయంతో చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్..!

సొంతగడ్డపై తామెంత ప్రమాదకరమో బంగ్లాదేశ్ (దీఖఅస్త్రశ్రీఖసవంష్త్ర) జట్టు మరోసారి నిరూపించింది. తొలి టెస్టులో పాకిస్థాన్ బ్యాటర్లను వణికిస్తూ భారీ విజయాన్నందుకుంది. 'దమ్ముంటే మా ముందు దమ్ముంటే మా ముందు 70 ఓవర్లలో 260పైగా లక్ష్యాన్ని నిర్దేశించండి' అని సవాల్ విసిరిన సల్మాన్ అఘాతల పొగరను అణచివేస్తూ రెండు టెస్టుల సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లింది. మొదటి ఇన్నింగ్స్‌లో కాస్తో కూస్తో పోరాడిన పాక్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కుప్పకూలింది. నహిద్ రానా (5-40) బంతితో చెలరేగిన వేళ బంగ్లా 104 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా స్వదేశంలో పాక్‌పై బంగ్లాదేశ్ మొదటి విజయంతో చరిత్ర సృష్టించింది.ఢాకా టెస్టులో ఆతిథ్య బంగ్లాదేశ్ ధాటికి పాకిస్థాన్ నిలువలేకపోయింది. 268 పరుగుల స్వల్ప ఛేదనలో




బ్యాటర్ల వైఫల్యంతో పాక్ కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో నహిద్ రానా(5-40) ఐదు వికెట్లతో బంగ్లాదేశ్ విజయంలో కీలకమయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో పట్టుదలగా ఆడిన పాక్ ఆటగాళ్లు ఏమో

# అక్షర్ పటేల్‌కు భారీ జరిమానా..



ధర్మశాల: ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ బిసిసిఐ షాకిచ్చింది. సోమవారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌పై థ్రిల్లింగ్ విక్టరీ సాధించిన ఆనందంలో ఉన్న అక్షర్ పటేల్‌కు భారీ జరిమానా పడింది. స్లో ఓవర్-రేట్ కారణంగా ఐపిఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం అక్షర్‌కు రూ.12 లక్షల జరిమానా విధించారు. ఐపిఎల్ 2026 సీజన్ లో స్లో ఓవర్-రేట్ సమస్యలు పదేపదే చర్చనీయాంశంగా మారాయి. ఈ సీజన్‌లో పలువురు కెప్టెన్లు క్రమశిక్షణా చర్యలను ఎదుర్కొన్నారు. ఇప్పటికే శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యాలకు స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా ఎదుర్కొన్నారు.కాగా, మ్యాచ్ విషయానికి వస్తే.. పంజాబ్ నిర్దేశించిన 211 పగరుల లక్ష్య ఛేదనలో మొదట తడబడిన ఢిల్లీ.. తర్వాత పుంజుకుని అద్భుత విజయాన్ని అందుకుంది. 19 ఓవర్లలోనే 7 వికెట్లు కోల్పోయి ఢిల్లీ 216 పరుగుల చేసి థ్రిల్లింగ్ విక్టరీని అందుకుంది. ఢిల్లీ బ్యాటర్లలో కెప్టెన్ అక్షర్ పటేల్(56), డేవిడ్ మిల్లర్(51) అర్ధ శతకాలతో రాణించగా.. చివర్లలో అశుతోష్(24), మధవ్(18 నాటౌట్), అకిబ్(10 నాటౌట్) మెరుపులు మెరించడంతో ఢిల్లీ మరో ఓవర్ మిగిలుండగానే మూడు వికెట్ల తేడాతో గెలుపొందింది.

# కలల కప్ కోసం పకడ్బందీగా.. ఆల్‌రౌండర్లతో సఫారీ స్క్వాడ్..!



మహిళల టీ20 ప్రపంచకప్ సమీపిస్తుండడంతో దక్షిణాఫ్రికా బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. గత సీజన్‌లో రన్నరప్‌తోనే సరిపెట్టుకున్నా.. ఈసారి టైటిల్ లక్ష్యంగా మంగళవారం లారా వొల్వార్డ్ కెప్టెన్‌గా పటిష్టమైన బృందాన్ని ఎంపిక చేసింది. పొట్టి ఫార్మాట్‌లో రాణిస్తున్న15 మందికి చోటు దక్కగా.. వీరిలో సీనియర్ పేసర్ షబ్నిం ఇస్మాయిల్ కూడా ఉంది. వరల్డ్‌కప్ కోసం వీడ్కోలు వెనక్కి తీసుకున్న ఆమె మెగా ఈవెంట్‌లో సఫారీ పేస్ దళాన్ని నడిపించనుంది.అందని ద్రాక్షలా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీని పట్టేసేందుకు దక్షిణాఫ్రికా సిద్ధమవుతోంది. నిరుడు భారత గడ్డపై వన్డే ప్రపంచకప్‌లో అదిరే ఆటతో ఫైనల్ చేరినా.. అనూహ్యంగా తడబడిన సఫారీ సైన్యం.. ఈసారి టైటిల్ లక్ష్యంగా స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. అనుభవజ్ఞురాలైన లారా వొల్వార్డ్ కెప్టెన్సీలో పొట్టి ప్రపంచకప్‌ను తన్నుకుపోవడానికి వస్తోంది. వన్డే ప్రపంచకప్ ఆడిన చాలామందికి పొట్టి కప్ ఆడబోతున్నారు. కానీ, గత సీజన్‌లో సఫారీ టీమ్ ఫైనల్ చేరడంలో కీలకమైన అనెకే బాస్చ్ మాత్రం ఈ ఎడిషన్‌కు ఎంపికవ్వలేదు.



# టీ20 ప్రపంచకప్ 2026.. దక్షిణాఫ్రికా జట్టు ప్రకటన

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచకప్ 2026 కోసం దక్షిణాఫ్రికా తమ జట్టును ప్రకటించింది. లారా వోల్వార్డ్ జట్టుకు నాయకత్వం వహించనుంది. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న సీనియర్ ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ జట్టులో చోటు దక్కించుకుంది. 37 ఏళ్ల షబ్నిమ్ 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పి.. తన నిర్ణయాన్ని మళ్లీ వెనక్కి తీసుకుంది. అలాగే, గత ఏడాది తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, జట్టులో చేరిన మాజీ కెప్టెన్ డేన్ వాన్ నీకెర్క్ కూడా అవకాశం ఇచ్చారు. వీరితోపాటు టాజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, క్లో ట్రయాన్, అయబోంగా ఖాకా వంటి పలువురు అనుభవజ్ఞులైన క్రీడాకారిణులకు జట్టులో చోటు దక్కింది. దక్షిణాఫ్రికా మహిళల టీ20 జట్టు: లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, నాడిన్ డి క్లెర్క్, అన్నరీ డెర్క్‌సెన్, షబ్నిమ్ ఇస్మాయిల్, సినాలో జాఫ్తా (ఔఖ), మారిజాన్నే కప్, అయాబొంగా ఖాకా, సునే లూస్, కరాబో మెసో (ఒఎ), నోన్‌కులులేకో మ్లాబా, కైలా ఫ్లోక్‌హుక్, కైలా ఫ్లోక్‌హుక్, నీకెర్క్.

# మా ప్లానింగే కొంపముంచింది: శ్రేయస్





హైదరాబాద్: ఐపిఎల్‌లో ప్రథమార్థంలో వరసగా ఆరు మ్యాచ్‌లో గెలిచి పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో తొలి స్థానంలో ఉంది. ద్వితీయ ఆర్థంలో వరసగా నాలుగు మ్యాచ్‌లలో ఓటమి చవిచూసి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలోకి పడిపోయింది. ఇప్పుడు ప్లే ఆఫ్స్‌కు చేరుకోవడం కష్టం మారింది. మిగిలిన మూడు మ్యాచ్ లలో గెలిస్తేనే పంజాబ్ ప్లేఆఫ్స్ కు చేరుతుంది. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోయింది. పంజాబ్‌పై ఢిల్లీ మూడు వికెట్ల తేడాతో గెలిచింది. పంజాబ్ తొలుత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోఏయి 216 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ సందర్భంగా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మీడియాతో మాట్లాడారు.ఈ వికెట్ 210 పరుగులు చేయడం అనేది పెద్ద టార్గెట్ అని చెప్పుకొచ్చాడు. బౌన్స్‌లో మార్పుతో పాటు సీమ్ అవుతుండడంతో తాము 30 పరుగులు ఎక్కువ చేశామని అనిపించిందన్నాడు. పిచ్ సీమర్లకు బాగా అనుకూలించడంతో పేసర్లతోనే బౌలింగ్ చేయించానని, దీంతో చాహల్ పక్కన పెట్టానని శ్రేయస్ వివరించారు. పేస్ బౌలింగ్‌లో వికెట్ల రాకపోవడంతో కెప్టెన్ గా తాను విఫలమయ్యాయని తెలియజేశాడు.

డెత్ ఓవర్లలో హార్డ్ లెంగ్త్‌కే కట్టుబడి ఉన్నామని, క్రీజులోకి వచ్చిన బ్యాటర్‌కు షార్ట్ ఆఫ్ బంతులు వేయడంతో పాటు హార్డ్ లెంగ్త్ పై ఎక్కువగా బంతులు వేయించానని శ్రేయస్ పేర్కొన్నాడు.

మా ప్లానింగ్‌లో లోపంతో పాటు ఎగ్జిక్యూషన్‌లో పర్‌ఫెక్ట్‌గా లేదన్నారు. యుజ్వేంద్ర చాహల్‌తో బౌలింగ్ చేయించకపోవడం ఓటమికి కారణమని క్రికెట్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. తొలి ఓవర్ నుంచి 6 ఓవర్ల మధ్య యార్కర్లు సంధించలేదని అందుకే పంజాబ్ ఓటమిని చవి చూస్తిందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేనే నాలుగు ఓవర్లు బౌలింగ్ చేశానా?....

# నమ్మలేకపోతున్నా?: డిసి బౌలర్




**హైదరాబాద్:** ఐపిఎల్ లో భాగంగా పంజాబ్ పై ఢిల్లీ ఘన విజయం సాధించింది. పంజాబ్‌పై ఢిల్లీ మూడు వికెట్ల తేడాతో గెలిచింది. పంజాబ్ తొలుత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోఏయి 216 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్ విజయంలో ఓ కుర్రాడు కీలక పాత్ర పోషించాడు. మాధవ్ తీవారి నాలుగు ఓవర్ల బౌలింగ్ చేసి రెండు మెయిన్ వికెట్లు పడగొట్టాడు. చివరలో బ్యాటింగ్ కు దిగిన మాధవ్ ఎనిమిది బంతుల్లో 18 పరుగులు చేయడంతో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా అతడు మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించినందకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ జట్టులో ఆటగాడిగా అవకాశం ఇచ్చినందుకు జట్టు మేనేజ్‌మెంట్‌కు థ్యాంక్స్ చెప్పాడు. బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ సర్ తో బౌలింగ్ చేయడంలో చాలా కష్టపడ్డానని, ప్రతి ప్రాక్టీస్ సెషన్‌లో మెరుగుపరుచుకోవడమే తన లక్ష్యామన్నారు.తాను నాలుగు ఓవర్లు బౌలింగ్ చేయడం అద్భుతంగా ఉందని, ఈ వికెట్‌పై లెంగ్త్ బంతులు వేయడంతో పాటు వైడ్ బాల్స్, షార్ట్ బాల్స్ వేశానని వివరించాడు. రెండో ఓవర్‌లో ఎక్కువ పరుగులు ఇస్తే తానే బౌలింగ్ చేస్తానని అక్షర్ పటేల్ సరదాగా చెప్పాడని తెలియజేశాడు. బ్యాటింగ్ కోచ్ ఇయాన్ బెల్‌తో కలిసి పవర్ హిట్టంగ్స్‌పై ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తున్నానని వెల్లడించారు. తనలో పవర్ ఉందని బెల్ చెప్పాడని, అనవసరంగా ఫ్యాన్సీ షాట్లు ఆడొద్దని చెప్పాడని, బంతిని బట్టి కదలికలు ఉండాలని కోచ్ చెప్పారన్నారు. క్రికెట్‌లో మంచి చెడులు ఉంటాయని, ప్రాసెస్ కొనసాగించడం చాలా ముఖ్యమన్నారు. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో తన క్యాచ్ డ్రాప్ అయిందని, పరుగులు కూడా వచ్చాయని, తనకు అదృష్టం కలిసి వచ్చిందన్నారు. తాను బౌలర్‌నా? బ్యాట్స్‌మెన్‌నా అనే ప్రశ్నకు మాధవ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చాడు. తాను వంద శాతం బౌలర్, వంద శాత బ్యాట్స్‌మెన్ అని చెప్పాడు.

బుధవారం, మే 13, 2026
మన ప్రజావాణి తెలుగు దినపత్రిక



# దృశ్యం 3 తెలుగు ట్రైలర్ విడుదల..

## ఈసారి వెంకటేష్ రీమేక్ లేదు!




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' తెలుగు ట్రైలర్ విడుదలైంది. సోమవారం విడుదలైన ఈ ట్రైలర్‌తో తెలుగు ప్రేక్షకుల్లో ఉన్న ఓ ముఖ్యమైన సందేహానికి తెరపడింది. గత రెండు భాగాల్లా కాకుండా, ఈసారి వెంకటేష్‌తో రీమేక్ ఉండదని, మలయాళ వెర్షన్‌నే తెలుగులో డబ్ చేసి విడుదల చేయనున్నారని స్పష్టమైంది. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా మే 21న ఈ చిత్రం మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

ఈసారి కథలో కొత్త కోణాన్ని చూపించబోతున్నట్టు దర్శకుడు జీతూ జోసెఫ్ తెలిపారు. "గత రెండు భాగాల్లో జార్జ్ కుట్టికి తన వెనుక ఎవరున్నారో తెలుసు. కానీ ఈసారి తనను ఎవరు వెంబడిస్తున్నారో, శత్రువు ఎవరో తెలియని భయంలో అతను ఉంటాడు. ఇదే ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెడుతుంది" అని జీతూ జోసెఫ్ వివరించారు. ఈ తెలియని భయమే ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది.

ఇటీవల కొచ్చిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మోహన్‌లాల్ సరదాగా మాట్లాడుతూ.. "జార్జ్‌కుట్టిని కాపాడమని నేను చాలాసార్లు అడిగాను, కానీ అతను ఇంకా సేఫ్ కాలేదు. కాబట్టి మీరు దృశ్యం 4 కూడా ఆశించవచ్చు" అని వ్యాఖ్యానించి, సీక్వెల్స్‌పై ఆసక్తిని పెంచారు. ఈ చిత్రంలో మీనా, అన్సిబా హసన్, ఎస్తేర్ అనిల్, సిద్దిఖ్, ఆశా శరత్ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మించిన ఈ చిత్రం రన్ టైమ్ 2 గంటల 39 నిమిషాలుగా ఉంది. సినిమాకు సెన్సార్ బోర్డు ఖ/ూ సర్టిఫికెట్ జారీ చేసింది. మే 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# శర్వానంద్ 'భోగి'.. మందారంగా డింపుల్ హయతి

యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి హీరోయిన్ డింపుల్ హయతి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'మందారం' అనే పాత్రలో నటిస్తోంది.

"ప్రపంచం కోరుకున్న అందం.. కానీ ఆ ఆత్మను ఎవరూ అర్థం చేసుకోలేకపోయారు" అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎర్ర చీరలో డింపుల్ హయతి ఎంతో పవర్‌ఫుల్‌గా, బోల్డ్‌గా కనిపిస్తోంది. చేతిలో విసనకర్ర పట్టుకుని తీక్షణంగా చూస్తున్న ఆమె లుక్, 1960ల నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉంది. ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా, ఎవరినీ లెక్కచేయని తత్వంతో ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది.

ఇటీవలే ఈ సినిమా నుంచి మరో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్‌ను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆమె 'కందుల సులోచనా రాణి' అనే పాత్రలో మోదుగ ఆకులతో బుట్టలు అల్లే పల్లెటూరి యువతిగా కనిపించింది. ఈ చిత్రంలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నాడు.

1960ల కాలంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న రక్షాబంధన్ కానుకగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు.



# హీరోల బాటలో రకుల్ యూటర్న్.. మరో రమ్యకృష్ణ కానుందా?

ఒకప్పుడు హీరోలు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకొని.. ఆ తర్వాత యూటర్న్ లో భాగంగా విలన్ గా ప్రేక్షకులను మెప్పిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే గ్లామర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఎప్పుడూ చిలిపి పాత్రలు, గ్లామరస్ రోల్స్‌తో అలరించే ఈ భామ, ఇప్పుడు ఏకంగా రామాయణంలో 'శూర్పణఖ'గా నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపించబోతోంది. నితేష్ తివారీ ప్రతిష్టాత్మక చిత్రంలో రకుల్ చేస్తున్న ఈ ప్రయోగం చూస్తుంటే, ఆమె మరో రమ్యకృష్ణలా పవర్‌ఫుల్ విలనిజం పండించబోతోందని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ విశేషాలు మీకోసం..

నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియన్ బిగ్గెస్ట్ మూవీ 'రామాయణ'లో రకుల్ ప్రీత్ సింగ్ ఎంట్రీ ఖరారైందనే వార్త ఫిల్మ్ నగర్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఈ సినిమాలో రావణాసురుడి సోదరి శూర్పణఖ పాత్రను రకుల్ పోషించబోతుందట. ఎప్పుడూ కమర్షియల్ సినిమాల్లో మెరిసే రకుల్, కథను మలుపు తిప్పే ఇలాంటి క్లిష్టమైన పాత్రను ఎంచుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

గతంలో రమ్యకృష్ణ వంటి వారు నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలు చేసి తమ నట విశ్వరూపాన్ని చూపించారు. ఇప్పుడు రకుల్ కూడా అదే బాటలో నడుస్తోంది. హీరోయిన్ అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనకు ఆస్కారమున్న నెగటివ్ షేడ్స్ కూడా చేయగలనని ఆమె నిరూపించుకోవాలని చూస్తోంది. ఈ పాత్ర కనుక క్లిక్ అయితే, రకుల్ కెరీర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోవడం ఖాయం. ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. కన్నడ రాకింగ్ స్టార్ యష్ రావణాసురుడిగా కనిపించబోతుండగా, ఆయనకు సోదరిగా రకుల్ తన పెర్ఫార్మెన్స్‌తో పోటీ పడనుంది. ఇక యష్, రకుల్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందోనని అభిమానులు ఇప్పటి నుంచే ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. శూర్పణఖ పాత్ర రామాయణంలో చాలా కీలకమైనది. ఒకరకంగా కథలో ఘర్షణ మొదలయ్యేది ఆమెతోనే. ఈ పాత్రలో రకుల్ సక్సెస్ అయితే, భవిష్యత్తులో ఆమె కోసం మరిన్ని వైవిధ్యమైన, నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలు క్యూ కట్టడం గ్యారెంటీ. కేవలం అందంతోనే కాదు, తనలోని నటనతోనూ ఆడియన్స్‌ను భయపెట్టేందుకు రకుల్ సిద్ధమవుతోంది. స్టార్ హీరోయిన్ స్థాయి నుంచి గ్రే షేడ్ పాత్రకు యూటర్న్ తీసుకోవడం రకుల్ చేస్తున్న పెద్ద రిస్క్ అనే చెప్పాలి. కానీ, ఇలాంటి రిస్క్ తీసుకుంటేనే నటిగా గుర్తింపు వస్తుంది. మరి రామాయణంలో శూర్పణఖగా రకుల్ ఎంతవరకు మెప్పిస్తుందో చూడాలి.

# మహాకాళేశ్వరుడి సన్నిధిలో తమన్నా..

ప్రముఖ నటి తమన్నా ఈ తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మ ముహూర్తంలో జరిగే అత్యంత పవిత్రమైన 'భస్మ హారతి' సేవలో ఆమె పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తన స్నేహితురాలు, నిర్మాత ప్రజ్ఞా కపూర్‌తో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్ఛారణలు, గంటల నాదాల మధ్య జరిగిన ఈ క్రతువులో తమన్నా అత్యంత భక్తిశ్రద్ధలతో లీనమై ప్రార్థనలు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

దర్శనం అనంతరం తమన్నా మీడియాతో మాట్లాడుతూ, "దైవ పిలుపు ఉన్నప్పుడే ఎవరైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకోగలరు. ఈ రోజు భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం నా అదృష్టం. అక్కడ కూర్చుని ఆ ఆధ్యాత్మిక ప్రకంపనలను అనుభూతి చెందడం ఒక గొప్ప శక్తిని ఇచ్చింది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆలయ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, తన రాబోయే ప్రాజెక్టులు విజయవంతం కావాలని మొక్కుకున్నారు. సినిమాల విషయానికి వస్తే, తమన్నా త్వరలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్యాన్' అనే ఫోక్‌లోర్ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్, టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 28న రక్షా బంధన్ కానుకగా విడుదల కానుంది. మధ్య భారతదేశంలోని దట్టమైన అడవుల నేపథ్యంలో, పురాతన ఇతిహాసాలు, దేవాలయాల చుట్టూ ఈ కథ సాగనుంది. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.



# ఎన్టీఆర్-నీల్ క్రేజీ అప్డేట్.. ముందుగానే ఫస్ట్ గ్లింప్స్?

2027 జూన్ 11న సినిమా రిలీజ్ అని తాజా సమాచారం

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్' ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రంపై దేశవ్యాప్తంగా అంచనాలు నెలకొన్నాయి. కాగా, తారక్ పుట్టినరోజు సందర్భంగా మే 20న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేస్తారని అందరూ భావించారు. అయితే, అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచేలా మేకర్స్ ఒక రోజు ముందుగానే ఈ గ్లింప్స్‌ను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మే 19 అర్ధరాత్రి 12 గంటలకు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసి, తారక్ పుట్టినరోజు వేడుకలను ముందుగానే ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. దీంతో అభిమానుల సంబరాలు అర్ధరాత్రి నుంచే మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ పాన్-ఇండియా చిత్రం '===' తర్వాత తారక్ చేస్తున్న సోలో ప్రాజెక్ట్ కావడంతో దీనిపై భారీ హైప్ నెలకొని ఉంది. ఈ చిత్రాన్ని 2027 జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్, ఎలివేషన్స్‌తో తారక్‌ను ఎలా చూపిస్తారోనని సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com